ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

Entered

డిసెంబర్ 17, 2006

ఆర్టీసి పరుగుతో డైమండ్ జూబ్లీ

హ్యాపీ బర్త్‌డే

(17.12.2006 నుంచి 23.12.2006 వరకు)

ఎం. ఇందిరమ్మ
2సం॥, డిసెంబర్-17
యాకమ్మ-లచ్చాపతి
ఉగ్గంపెల్లి-వరంగల్

మేఘన
1సం॥, డిసెంబర్-21
సునీత-సురేష్

పి. సుశీల్ చాంద్
డిసెంబర్-23
కల్యాణి-శ్రీనివాస్
సాయినగర్-విశాఖపట్నం

ఆర్. జెన్ని
1సం॥, డిసెంబర్-23
వరలక్ష్మి-రామాంజనేయులు
హనుమంతపురం-కృష్ణా

ఎం.సంతోషి
9సం॥, డిసెంబర్-1995
గౌరీదేవి-చిరంజీవిరెడ్డి
విశాఖపట్నం

ఎ.వివేక్‌గౌడ్
4సం॥, డిసెంబర్-2002
మంజుల-బాలేష్‌గౌడ్
దుబ్బాక-మెదక్

కె. సాయికశ్యప్
హరిప్రియ-శ్రీధర్

పి. శ్రీనివాస్
2సం॥, డిసెంబర్-2004
పద్మ-రాజా
జిన్నూరు-ప॥గో॥

ఉత్తేజ్
5సం॥, డిసెంబర్-2001
విజయ-సోమన్న
తాటిపాముల

దీక్షిత
1సం॥, డిసెంబర్-2005
ఇందిర-సుధీర్
తాటిపాముల

ప్రణయ్
సుచరిత-నాగేష్
నల్లగొండ

డి. ప్రీతి(అమ్ములు)
2సం॥, డిసెంబర్-2004
లత-నర్సాజి
కొండాపురం-నల్లగొండ

రితిక
అనూరాధ-విజయ్
ఆదోని

సాయి దీపక్
అనూరాధ-విజయ్
ఆదోని

ఆర్.జె.వి.
ప్రసాదిని(పప్పి)
వరప్రసాద్-రామజగన్
దాసన్నపేట-విజయనగరం

పి. సాంబశివరావు
1సం॥, డిసెంబర్-2005
అన్నపూర్ణ-శ్రీనివాసరావు
వేమవరం-ప్రకాశం

పి. సృజన్
6సం॥, డిసెంబర్-2000
పద్మ-రాజా
జిన్నూరు-ప॥గో॥

స్త్రీలు చైతన్యవంతం కావాలి

మన అతిథి గురించి...

పేరు	:	వసంత కన్నాభిరాన్
జననం	:	**18 జులై, 1939**
విద్య	:	ఎం.లిట్ (ఇంగ్లీష్ లిటరేచర్)
వృత్తి	:	కన్సల్టెంట్, రచయిత్రి, ఫెమినిస్ట్ ఉద్యమకారిణి
నచ్చిన పుస్తకం	:	జొాన్ డిడియాన్ రాసిన ది ఇయర్ ఆఫ్ మాజికల్ థింకింగ్
బలం	:	భయం లేకపోవడం, నిజాయితీ, స్వేచ్ఛ
బలహీనత	:	త్వరగా నమ్మడం
ఇష్టాయిష్టాలు	:	సంప్రదాయ సంగీతం వినడం, పుస్తకాలు చదవడం, వంట చేయడం

లక్ష్యం, విలువలు నేపథ్యంగా ఉన్న ధోరణి మారి కేవలం నేడు డబ్బే పరమావధిగా మారింది. ప్రతి ఒక్కరూ డబ్బు సంపాదనకోసం పరుగులు తీస్తున్నారు. సమాజంలో పెరుగుతున్న హింసను ఎవ్వరూ అడ్డుకోవడంలేదు. కుటుంబంలో సైతం ఎవరెటు పోయినా పట్టించుకోవడంలేదు. ఎవరి పనులు వారికి ముఖ్యమైపోయాయి. హింస పెరుగుతోంది. చదువుపై ఆసక్తి లేదు. పుస్తకాలు చదవడంలేదు. ప్రతి అంశాన్నీ డబ్బుకు ముడిపెట్టి ఆ దిశలో పరుగులు తీస్తున్నారు. ఏదో ఒక పనిచేస్తూ అతి తక్కువ కాలంలో బోల్డంత డబ్బు సంపాదించాలనే కోరిక పెరిగింది. యువతలో, మహిళల్లో ఇదే ధోరణి కనిపిస్తోంది. పట్టణాల్లో కంటే గ్రామీణస్థాయి యువతలో భవిష్యత్‌పట్ల, విలువలపట్ల ఆశ, నమ్మకం వున్నాయి. ఇందుకే గ్రామీణస్థాయిలో మార్పు సాధ్యమౌతుంది. అక్కడే చైతన్యం బాగా వుంది. పట్టణాల్లో వినేవాళ్ళే లేరు. స్త్రీల హక్కులకోసం, స్వేచ్ఛకోసం తొలితరం మహిళలెందరో పోరాడి జీవితాలను ధారపోసి సాధించిన ఫలాలను నేటి మహిళలు అనుభవిస్తున్నారు. చట్టాలు, హక్కులు అంటూ గుడ్డిగా అనుసరించక వాటిపై అవగాహన ఏర్పర్చుకోవాలి. అలా కాకుండా అనుభవిస్తోన్న స్వేచ్ఛవల్ల రాబోయే ఆకస్మిక ఆపదలను ఎదుర్కోలేక, పోరాడలేక చేతులెత్తేస్తున్నారు. హక్కులను నిలబెట్టుకునే చైతన్యం స్త్రీలలో వున్నపుడు మహిళాభ్యుదయం సాధ్యమౌతుంది.

ఈ సంచికలో...

టపా ... 2
మనమూ మన నమ్మకాలు ... 4
సలహాలు ... 5
ఇలా వుందామా... ... 7
క్యాంపస్ ఛాట్ 10
సినిమా కబుర్లు ... 11
బాలనేస్తాలు ... 12
అట్టమీది కథ ... 14

ఇంకా...

ఇంటి సంగతులు 6
అదృష్టవంతురాలు

సీరియల్ 8
తెలుగుగడ్డ

కథ 18
వైరుధ్యం

అవీ...ఇవీ ... 20
చల్తే... చల్తే ... 21
మనసా... తెలుసా ... 22
విజ్ఞానవీచిక ... 23
కొత్త పుస్తకాలు ... 24

మధురం

ప్రేమను ఎన్ని రకాలుగా నిర్వచించుకున్నా, మొత్తానికది ఆసాంతం మధురం. 'పంచదారకన్న పనసతొనలకన్న జుంటితేనెకన్న జున్నుకన్న చెరకు రసముకన్న చెలిప్రేమ తీపిరా' అన్నాడు వేమన. ప్రేమలో ఎన్నోరకాలు... దొంగప్రేమ, కొంగప్రేమ. ఈనాటి ప్రేమలు చాలావరకూ కపటప్రేమలే. నన్ను ప్రేమించకపోతే నిన్ను చంపేస్తానని, లేదా టవరెక్కి దూకిచస్తానని బెదిరించేప్రేమలే ఎక్కువ. ఇవన్నీ ప్రేమవిలువ తెలియనివారు చేసేవి. మొత్తం మీద 'e-తరం ప్రేమ'ను అందించిన స్నేహకు విత్ ప్రేమతో...

– భాగ్యరాజ్, పొన్నల్

హర్షణీయం

డిసెంబర్ 3 నాటి స్నేహ అను బంధంలో అందించిన అట్టమీది కథ 'e-తరంప్రేమ'లో నేటి 'ప్రేమ' అనుకుంటున్న ప్రేమలను, 'ప్రేమ'గా భ్రమ కలిగించే ప్రేమలను, ప్రేమంటే అసలేంటనే సంగతైనా తెలుసుకోలేని ప్రేమలను గురించి రచయిత చమత్కారంగా, చక్కగా, విశ్లేషణాత్మకంగా తెలియజేశారు. చల్తేచల్తే కాలమ్‌ద్వారా కిషోర్‌కుమార్‌గారి గురించి అందించడం బావుంది. సినిమారంగంలో కొలువై ఉన్న నీలినీడలనూ, సాధకబాధకాలనూ శకుంతలగారు తన మాటలద్వారా వ్యక్తపరిచారు. బలరాంగారి కార్టూన్లు హాస్యపుజల్లులు కురిపించాయి. పత్రికకు నిండుతనాన్ని తెచ్చాయి. క్యాంపస్ ఛాట్‌లోని అంశాలు ఆలోచింపజేస్తూ యువతకు సూచనలిచ్చేవిగా, ఉపకరించేవిగా ఉంటున్నాయి.

ఎన్. సుభాష్‌చంద్రబోస్, ఇలిసిపురం, శ్రీకాకుళం

విజ్ఞానదాయకంగా

విధ్యుక్తధర్మాన్ని ఆచరించడమే ధర్మమనుట లంక సత్యనారాయణగారి మాట. అది యదార్థం. జాతి, కుల, మతాలు తెలుసుకుని ప్రేమ సాధించడం అనితరసాధ్యం. సర్వ లక్షణాలున్న కిషోర్‌కుమార్ గురించిన చక్కటి వ్యాసాన్నందించడం బాగుంది. చంద్రునిపై కర్మాగారాలను నిర్మిస్తారంటూ రాసిన ఆర్టికల్ శీర్షికకు తగ్గట్లు విజ్ఞానదాయకంగా వుంది.

– వాస్తు రామచంద్ర, రామ్‌జీ నగర్

సహజంగా...

'ఇలా ఉందామా'లో మధ్యతరగతి కుటుంబాలు చేసే పొరబాట్లు చెప్పి, ఆర్థిక క్రమశిక్షణలేకుండా ప్రవర్తిస్తే వారికొచ్చే అనర్థాలను అతిసహజంగా వివరించారు. తెలుగు గడ్డ సీరియల్ బాగుంటోంది. క్యాంపస్ ఛాట్ ఆసక్తికరంగా వుంది. కథ ఆసక్తికరంగా సాగింది. యాంత్రిక జీవితంతో సతమతమతుతున్న వారికి ఇలాంటి కథలు కాస్త ఉపశమనం కలిగిస్తాయని చెప్పడం అతిశయోక్తికాదు. 'సినిమా కబుర్లు' శీర్షికలో కొత్త వరవడిని సృష్టించారు.

మేడిశెట్టి గురుమూర్తి, అలకాపురి కాలనీ
హైదరాబాదు

నెట్ ప్రేమలు

'ప్రేమ'అనేది మెదడులోని రసాయనికచర్యల వల్ల జనిస్తుందనే విషయం నిర్వివాదాంశం. ఈ విషయం తెలీని చాలామంది యువతీయువకులు ప్రేమలను రకరకాలుగా వ్యక్తీకరిస్తూ, తమ జీవితాలను మధ్యలోనే బుగ్గిపాలు చేసుకుంటున్నారు. టీనేజీలో పుట్టే ప్రేమపట్ల నేటి యువతీయువకులు జాగ్రత్తగా మసలుకుంటే తమ జీవితాలు నందనవనాలు కాగలవు. వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న కమ్యూనికేషన్ పుణ్యమా అంటూ నేటి యువత తమ విలువైన కాలాన్ని, ధనాన్ని ఇంటర్‌నెట్, సెల్‌ఫోన్‌వంటి సాధనాలవల్ల నష్టపోతోంది. 10నిమిషాల్లోనే పరిచయాలు పెంచుకుని 20 నిమిషాల్లో విడిపోతున్నారు. గంటలతరబడి సెల్‌ఫోన్‌లలో రహస్యంగా మాట్లాడుతూ ప్రేమ వ్యవహారాలు నడిపిస్తున్న పిల్లలపట్ల అప్రమత్తంగా మెలగి, తమ పిల్లల బంగారుభవిష్యత్తును కాపాడుకోవాల్సిన అగత్యం తల్లిదండ్రులందరిపైన ఎంతైనా ఉంది.

సొరెడ్డి రామచంద్రారెడ్డి, యాడికి, అనంతపురం

లేఖల నుండి ఛాటింగ్ వరకూ

ఈసారి కవర్‌స్టోరీలో ప్రస్తుత యువతరం పోకడలు కళ్లకు కట్టినట్లుగా వర్ణించారు. ఒకప్పుడు విశ్వవిద్యాలయాల్లో ఒకరినొకరు అర్థంచేసుకుని ప్రేమించుకునేవారు. కానీ ప్రస్తుతప్రేమలు యూనివర్సిటీలనుంచి హైస్కూల్‌స్థాయికి దిగజారాయి. ప్రేమత్యాగాన్ని కోరుతుందనేది ఒకనాటిమాట. ప్రేమ ప్రాణాన్ని కోరుతుందనేది నేటిమాట. ఇందుకు నేటిసినిమాలు ఒక ముఖ్యకారణం.

శారీరకసంబంధాలస్థాయి దాటని సినిమాలు ప్రేమను గురించి అంతకన్నా ఏం చెప్పగలవు? ప్రపంచీకరణక్రమంలో ప్రేమకూడా విశ్వవ్యాప్తం అవుతోంది. ప్రేమలేఖలనుంచి ఇంటర్నెట్ ఛాటింగ్‌ల వరకూ ఎదిగింది ప్రేమ. మార్కెట్ ఎకానమీ నేటి యువతను నడిపిస్తోంది. అన్ని వస్తువుల్లాగానే గాళ్‌ఫ్రెండ్! నేటి ప్రేమలగురించి ఇంతకన్నా ఏం వ్యాఖ్యానించగలం?

మార్టూరు అజయ్, చిలకలూరిపేట, గుంటూరు

రూ.510/-ల ఇంగ్లీష్ కోర్సు రూ.150/-కే

లేటెస్ట్ టెక్నాలజీ సహాయంతో



మొత్తం మూడు డివిజన్ల ప్రత్యేక ఇంగ్లీష్ కోర్స్

డివిజన్-1	డివిజన్-2	డివిజన్-3	రూ.
రూ.130/-	రూ.170/-	రూ.210/-	510/-

రూ. 150/-కే ఇవన్నీ!

డివిజన్-1 ABCD ల నుంచి ఇంగ్లీష్ చదవటం, రాయటం, నేర్పుతూ, ప్రతి ఒక్కరికీ కావలసిన స్థాయిలో స్టాండర్డ్ ఇంగ్లీష్ నేర్పబడుతుంది. ఈ కోర్స్ ఫీజు రూ.130/-

డివిజన్-2 తప్పులు లేకుండా ఇంగ్లీషు రాయుటకు కావలసిన ఆంగ్ల వ్యాకరణం పరిపూర్ణంగా సులభ సూత్రాలతో చాలా ఈజీగా నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ.170/-

డివిజన్-3 ఎంతో సులభంగా, ఏ సందర్భంలోనైనా తడబడకుండా, తప్పులు లేకుండా, మంచి నీళ్ళు త్రాగుతున్నట్లుగా మంచి ఇంగ్లీషు మాట్లాడటం నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ.210/-

ఇంగ్లీష్ నేర్చుకోవడం ఇంత ఈజీనా!...

నేను ఒకసారి రైలులో ప్రయాణిస్తున్నాను. నా ప్రక్కసీటులోని వ్యక్తి స్టూడెంట్స్ ఇంగ్లీష్ ఇన్‌స్టిట్యూట్ వారి పుస్తకాలు చదువుతున్నాడు. నేనూ టైంపాస్ కొరకు ఒక బుక్ తీసుకొని చదివాను. అంతే! నాకు ఆశ్చర్యంవేసింది. "ఇంగ్లీష్ నేర్చుకోవడం ఇంత ఈజీనా!..." అనిపించింది. నేనూ పుస్తకాలు తెప్పించుకుని చదివి ప్రస్తుతం నేను చక్కగా ఇంగ్లీష్‌లో మాట్లాడుతున్నాను.

- కె.కమలాకరరావు, విజయవాడ.

ఇదొక డిఫరెంట్ కోర్స్!

డిగ్రీవరకు చదివిన నేను ఇంగ్లీష్‌లో మాట్లాడలేకపోయేవాడిని, నా మిత్రుని వద్ద ఈకోర్స్ బుక్స్ చూశాను. ఇంగ్లీష్ ఫ్లూయెన్సీకి కరక్ట్‌గా ఉపయోగపడే బుక్స్ యివి. 'ఇదొక డిఫరెంట్ కోర్స్' అని నాకు అనిపించింది.

- వి.కె. రాజు, రాజమండ్రి.

కోర్స్ అద్భుతంగా ఉంది!

అవును! ఈ ఇంగ్లీష్ కోర్స్ చాలా అద్భుతంగావుంది. ఎందుకంటే, బాగా చదివినవారికే కాక, కొద్దిగా చదువుకున్న వారికి కూడా అర్థమయ్యేరీతిలో చెప్పిన విధానం చాలా బాగుంది.

- కె.సురేష్, హైదరాబాద్.

ఎక్కడా చూడలేదు

నేను డిగ్రీ వరకూ చదివాను. అయినా ఇంగ్లీష్ మాట్లాడలేక పోయేవాడిని. సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోండి అని ప్రకటన చూసి కోర్స్ కొన్నాను. నిజానికి నేను ఇలాంటి కోర్స్ బుక్స్ ఎక్కడా చూడలేదు.

- వై.చంద్రశేఖర్, విశాఖపట్నం.

సులభంగా వుంది

చాలా పుస్తకాలు చూశాను. ఇంగ్లీష్ నేర్పే విధానం ఆ పుస్తకాల్లో అర్థమయ్యేది కాదు నాకు, ఈ కోర్స్ కొని చదువుతుంటే, ఇంగ్లీష్ ఇంత సులభమా అనిపించేంతగా వుంది. చాలా సులభంగా ఇంగ్లీష్ నేర్చుకొన్నాను.

- జె.శ్రీనివాసులు, తిరుపతి.

STUDENTS' ENGLISH INSTITUTE

POST BAG NO.8569, New No. 203, Habibullah Road, (Near: KodambakkamRly. Stn;) T.Nagar, Chennai - 17.

నాకు ప్రస్తుతం రూ.510/-లు విలువగలిగిన ఇంగ్లీష్ కోర్సు కేవలం రూ.150/-లకే వి.పి.పి. ద్వారా పంపించండి. పోస్ట్‌మేన్‌కి పైకం చెల్లించి ప్యాకెట్‌ని తీసుకుంటానని హామీ ఇస్తున్నాను.

3914

Name: ....

Address: ....

....

....

....

.... Pincode

మనమూ - మన నమ్మకాలు

రుక్మిణి



అనుకరణాలు

"ఏమండీ... ఇదిగో కొనుక్కొచ్చా!" తెచ్చిన పాకెట్టు విప్పింది మా ఆవిడ. షరా మామూలే - చీరా జాకెట్టూ! నాణ్యత గురించి తెలియకపోయినా అవి నాసిరకం బాపతని గుర్తించే ప్రతిభ నాలో అఘోరించింది మరి. మా ఆవిడే మళ్లీ అందుకుంది.

"ఊరికే కాదండోయ్... ఈ వెయ్యిరూపాయల ఖరీదుకు చూడండి.." అని ఒక నాన్ స్టిక్ ప్యాన్ చూపిస్తూ "ఇది ఉచితం" అని ప్రకటించింది. 'వెయ్యి' మాటవిన్న తర్వాత నా బుర్ర పనిచేయటం మానేసింది. ఆవిడ వాగ్ధాటి ఆవిడది!

"కాదే భామా, ఇప్పుడు వాటి అవసరమేముందీ... అయినా ఇలాంటి ఆఫర్లు మనకేం లాభసాటి కావనే విషయం ఎన్నిసార్లు చెప్పాను..." విసుక్కున్నాను.

అయితే భామ బుగ్గలు నొక్కుకుని "చోద్యం... ఈ ప్లాను నాది కాదండీ. మన హిడింబి పిన్నిగారిది. ఆవిడ ఆవులించకుండానే పేగులు లెక్కబెట్టేరకం! బ్యాంకు సరళ కూడా తీసుకుంది. అయినా పిన్నిగారికి బోలెడు తెలుసు. ఆవిడ మాట వింటే మనం నష్టపోం..." అంది.

ఒక ఉతుకు తర్వాత చీర పీచుపీచు కావడం... 'ప్యాన్' అనబడే పెనం హ్యాండిలు రెండురోజులకే ఊడి ముక్కలవ్వడం సంగతటుంచితే, పిన్నిగారి మీద ఈవిడగారి నమ్మకం చెదరక పోవడం అత్యాశ్చర్యకరం!

చాలామందికి కొందరు ఆదర్శంగా మారుతుంటారు.. తప్పులేదు. వారేం సర్వజ్ఞసింగ భూపాలురు కాదు (నేను ప్రసిద్ధులగురించి కాదు చెప్పేది). ఒకరోజు మా యాద్గిరి గుప్పెడు గుట్కా నోట్లో లటుక్కున పోసుకుని ఎడాపెడా నములుతున్నాడు. వాడికి ఇంతకుముందా అలవాటు లేదు.

"మన బాసు (వాడికి బాసు మా ఊరి ప్రెసిడెంటు రావుగారు) గివ్వే తింటడు. ఒకరోజు నాకో పొట్లం ఇచ్చిండు. బాగుంది. అరె.. గాయన సర్పంచ్. గాయన తినంగలేంది మనం తింటే ఏమైంది?" అన్నాడు.

నాకు నవ్వొచ్చింది. "అదికాదురా... దానివల్ల చాలా నష్టాలు... నోటి క్యాన్సరు రావచ్చు. పేగులు చెడిపోవచ్చు... అమ్మో..."

వెంటనే వాడు నన్ను కరిచినంతపని చేసి "అబ్బో మన రావుసాబు కన్నా నీకెక్కువ తెల్సున్రా. గాయన సిటీల సదివిండు. ఇంగ్లీషు ధడధడా మాట్లాడతాడు. నష్టం... కష్టం... ఉంటే మరి ఆయనెందుకు బొక్కుతడు...?"

నేను తలపట్టుకున్నాను. వాడితో వాదించి లాభం లేదు. ఇట్లా కొందరు వ్యక్తులు కొందరిని కొన్ని విషయాల్లో టార్గెట్‌గా ఎంచుకుంటారు. చిత్రమైన సంగతేమిటంటే దానివల్ల ఒకటి రెండు సందర్భాల్లో ఎదురుదెబ్బలు తగిలినా... ఆలోచించనివారు కొందరైతే... లెంపలేసుకుని "రాం... రాం" చెప్పి వాళ్లపై నమ్మకాన్ని వదులుకునేవారు మరికొందరు.

మా కొలీగ్ ఉన్నాడు. అతనికి మా బాస్‌ను అనుకరించడం హాబీ. బాస్‌పై ప్రగాఢమైన నమ్మకం. అదెంతదాకా పోయిందంటే అతను వాడే బ్రాండు చెప్పులు, బూట్లు, బట్టలు కూడా శిరోధార్యంగా భావించి అమలు పరిచేదాకా పోయింది. ఇది కాస్తంత ఎబ్బెట్టు కలిగించే విషయం.

మరో రకం వ్యక్తులు... వీళ్లు తమ ప్రభావాన్ని ఇతరులమీద బలవంతంగా రుద్దే ప్రయత్నాలు చేస్తారు. దీనివల్ల వారికి కలిగే ప్రయోజనం కొన్ని సందర్భాల్లో అసలుండదు. ఓరోజు మా స్నేహితుడి ఇంటికి వెళ్లాను. వాడు తన శ్రీమతితో ఏదో తీవ్రంగా వాదిస్తున్నాడు.

"నేను చచ్చీచెడీ... బస్సులు దొరక్క... అబ్బో... నానా హైరానా... డీలాపడి స్కూలునుంచి ఇంటికొస్తాను. అలా కుక్కర్లో కాసిని బియ్యం కుదేస్తే అదే ఉడుకుతుంది. మళ్లీ ఈ పుల్కాల కార్ఖానా... ఇవన్నీ చేయడం నావల్ల కాదంటే వినవేం" ఆవిడగారు లబలబలాడింది.

నేను మావాణ్ణి బయటికి తీసుకొచ్చి సాగదీసి విషయం తెలుసుకుని తెల్లబోయాను.

"అరె రోజూ... ఏనాడూ లేంది ఈ పుల్కాలేందిరా?" అడిగాను.

"మరి మన మోహన్రావు (వాడి మిత్రుడు)గాడు రోజూ రాత్రి ఇవే తింటాడు. రాత్రిపూట అన్నం అస్సలు ముట్టడు తెల్సా!"

వాణ్ణి వెంటనే లాగి లెంపకాయ కొడదామనిపించింది. సదరు రావుది భారీకాయం. చెడామడాతిని శరీరం పెంచిన బాపతు. బీపీ తగలడింది. కొలెస్ట్రాల్ లెవెల్ దాటిపోతోందని అనుమానం. డాక్టరు వాణ్ణి ఒకటోరెండో పుల్కాలు.. లేకపోతే జొన్నరొట్టెలు లాగించి ఊరుకోమన్నాడు. అదీ మరికొంతకాలం బతకాలనుంటే అని హెచ్చరించాడు. అవీ ఎక్కువగా లాగిస్తే బుడగలా పేలిపోతావనీ వార్నింగిచ్చాడు. వాడికి అవసరం మరి! గడకర్రలా, రివటలా ఉన్న వీడికేం పుట్టింది?

"ఆరోగ్యం చాలా బావుంటుంద్రా...వాడు నమ్మకంగా చెప్పాడు. వాడి మాటలు నమ్మాలె... వాడు బోలెడంతమంది డాక్టర్ల దగ్గరికి తిరిగి సలహాలు పుచ్చుకుంటాడు... చాలా మంచి సలహాలిస్తాడు"

వాడికి లాగి ఒక్కటిద్దామనుకుని, ఆగి ఒక గంట కూర్చోబెట్టి గుణపాఠం లాగించాను, తిట్టాను. వాడు గొణుక్కుంటూ అన్నంమీద పడ్డాడు.

వ్యక్తుల మీది నమ్మకాలు అవతలి వ్యక్తి సామర్థ్యాన్ని బట్టి పెంచుకోవడంలో తప్పులేదు. అయితే ఆ నమ్మకాల్ని 'మక్కీకి మక్కీ'గా అమలు చేయాలనుకోవడం, మన విజ్ఞతకు విడాకులిచ్చి కార్యరంగంలోకి దూకడం మాత్రం నష్టాలకే దారి తీస్తుందని మనవి!

పాఠకులకు మనవి

మీకు లేదా మీవాళ్ళకు న్యాయ సంబంధమైన ఇబ్బందులేమైనా తలెత్తాయా? ఏం చేయాలో పాలుపోక సతమతమవుతున్నారా? అయితే వెంటనే ఆ సమస్యేంటో మాకు తెలియజేయండి.

న్యాయవాది

శ్రీ జి.ఎల్.నరసింహారావు

తగిన పరిష్కారాన్ని తెలియజేస్తారు.

మా చిరునామా:
ప్రజాశక్తి, ఆదివారం అనుబంధం,
ప్లేట్ నెంబర్: 1,
అశోక్ నగర్, హైదరాబాద్ - 500 020.

పాసుపుస్తకాల మార్పిడి సాధ్యమా?

మేమిద్దరమూ అన్నదమ్ములం. మా నాన్నగారు మా ఇద్దరికీ ఆస్తి విభజన చేశారు. 2004లో ఆయన మరణించారు. ఆయన పేరుమీద కొన్ని పాసుపుస్తకాలున్నాయి. వాటిని మా ఇద్దరి పేరుమీద విడివిడిగా తీసుకోవచ్చా? ఇది మా అమ్మగారికి సమ్మతమే. మేం వేర్వేరు కుటుంబాలలో ఉంటున్నాం. తన శేషజీవిత భద్రతపై మా తల్లికి ఎటువంటి సందేహమూ లేదు. మేం పాస్ పుస్తకాలు పొందటానికి ఐదురూపాయల స్టాంపుపై ఆమె అనుమతి పత్రం, మా ఇద్దరి విభజన పత్రం, మా మా నాన్నగారి మరణ ధృవీకరణ పత్రం, గ్రామకార్యదర్శి సర్టిఫికేట్‌లు సరిపోతాయా? లేకపోతే దీనికొరకు ఎటువంటి సర్టిఫికెట్లు అవసరమౌతాయో వివరాలతో తెలుపగలరు.

- జి. శ్రీనివాస రావు, ఒంగోలు

జి.ఎల్.నరసింహారావు
హైకోర్టు న్యాయవాది
9848994240

మీరు మీకు సంబంధించిన మండల రెవెన్యూ అధికారిని సంప్రదించండి. మీ అమ్మగారి ఆమోదమూ మీకుంది కావున మీరు చెప్పిన పత్రాలు సరిపోవచ్చు. ఇంకేమైనా సందేహాలున్నా ఎం.ఆర్.ఓగారిని అడిగితే సరిపోతుంది. ఇటువంటి వ్యవహారాలకు ఆయనే సంబంధిత అధికారి. వారినే సంప్రదించి పాసుపుస్తకాలు పొందొచ్చు.







ఇంటి సంగతులు

పులి కల్యాణి

అదృష్టవంతురాలు

మా ఇంటికి కొత్తకోడలొచ్చింది. దూరపు చుట్టరికమేం లేదు. మా అబ్బాయి నిరుద్యోగి. డిగ్రీచేశాడు. ఇంట్లోనే ఉన్నాడు. అమ్మాయి పెద్దగా చదువుకోలేదు. పైగా పల్లెటూర్లో పెరిగింది, గడసరి కాదు. పనీపాట తెలిసిన పిల్లే. కొత్త కాబట్టి కాస్తంత బెదురుగా ఉన్నా, అల్లుకుపోయి పనులు చేస్తుంటే చాలా ముచ్చటేసింది నాకు.

అయితే నాలో కొన్ని ప్రశ్నలు- నేను ఉద్యోగంలో చేరిన, అంటే ఆఫీసులో అడుగుపెట్టిన మొదటి రోజులు గుర్తుకొచ్చాయి. నిజం! నా కాళ్లు గడగడా వణిపోయినై! గొంతు ఎండిపోవడం... ఒళ్లంతా చెమట్లే... చెమట్లు!
యూనివర్సిటీలో చదివాను. పీజీ చేశాను. లెక్చరర్లకు నిక్‌నేములు తగిలించాను. అల్లరిచేశాను. అబ్బో... బృందం... ర్యాగింగ్‌లు. మరదంతా ఏమైపోయిందో ఏమో...

ఈ ఆఫీసులో కొలీగ్సు, ఆఫీసరుగారి సంగతి అలా వుంచి కొద్దిరోజులదాకా అటెండరును పిలిచి ఏదైనా పనిచెప్పాలన్నా బెరుకే! తర్వాత కొంత కాలానికి అలవాటైపోయింది. అందరిలో కలిసిపోయాను.

అదిసరే... తల్లిదండ్రుల దగ్గర ఇరవై ఏళ్లుపాటు పెరిగింది. వాళ్ల పెంపకపు గారాలు నాకు తెలీదు. వాళ్లే పనులు నేర్పారో... ఏం చేశారో తెలీదు. అట్లాంటిది. ఈ కొత్త ప్రదేశం... ఇంట్లో అన్నీ కొత్త మొహాలు... కొత్త పరిచయాలు... అయినా ఎలా సర్దుకుపోగలుగుతోందీ...?; ప్రశ్నే! ఉండబట్టలేక ఒకరోజు మా భామను మెల్లగా అడిగాను.

"అహో... అదికాదే! ఈ అమ్మాయి చకచకా పనులన్నీ చేసుకుపోతోంది. అబ్బో... నీ ట్రైనింగే అనుకుంటా... హేట్సాఫ్... అబ్బో... కళ్ల కదలికల్తోనే డైరెక్ట్ చేయగల ధీశాలివి సుమా...?" అన్నాను.

భామ తేలిగ్గా నవ్వి, ఇంకా తేలిగ్గా తీసిపారేసింది. "ఆ... సంబడం... ఈపాటి చోద్యానికి బోడి డైరెక్షన్లూ... ఇవి అందరాడపిల్లలూ వెలిగిచ్చేవే!" చేతులు అయిదారుసార్లు... మూతి మూడు వంకర్లు తిప్పింది. హత్తెరి... నేను డైలమాలో పడ్డాను. సాధారణంగా కోడలు పనిమంతురాలైతే, అత్త సంబరాలు పడిపోతుంది. అది వాళ్లకు 'ఆ' గుంపులో ఒక అదనపు క్వాలిఫికేషను. కొడుకు ప్రయోజకుడైతే తండ్రి ఉబ్బి తబ్బిబ్బవుతాడు. అది రూలుమరి. ఇదేం రివర్స్‌గేర్. నా బుర్రంతా వేడెక్కింది.

తర్వాత పరిశీలనకు తగులుకున్నాను. కోడలుపిల్ల చేసిన, చేస్తున్న పనుల్లో ఏవో వంకలు వెదకడం ప్రారంభించింది మా ఆవిడ. అదేం చిత్రమో అన్నింటికీ ఆ పిల్ల చిరునవ్వునే 'ఆయుధం' చేసుకున్నట్లు నవ్వి ఊరుకునేది.

ఓరోజు... "ఎందుకే అట్లా చిర్రుబుర్రులాడుతున్నావ్? అనడిగాను.

"అరె... ఏ పని చెప్పినా బుర్రకెక్కించుకోదు. ఎడ్డెం అంటే తెడ్డెం... లేకపోతే ఒక నవ్వు... అసలు..."

చాలాసేపు సోది చెప్పింది. మామూలే...! తప్పదు కాబట్టి వింటున్నట్లుగానే బుర్రకాయ ఊపసాగాను. నేను గమనించిందేమిటంటే పనిలో ఆ అమ్మాయికి నూటికి నూరు మార్కులేయాలి. చెప్పిన పనల్లా చేస్తుంది. మరి దీనికేం రోగం? ఎందుకీ సాధింపులు? అర్థంకాలేదు.

"అబ్బ! నేను విసిగిపోయానండీ బాబూ...!" ఆయాసపడుతూ, కూలబడుతూ అందోరోజు.

"దేన్లోనే... కోడలుపిల్లను సాధించడంలోనా?" నేను అలవాటు ప్రకారం ఒక ఛలోక్తి విసిరాను. కొంపమునిగింది. ఆవిడ 'కయ్యి'మని నా మీదకులేచింది.

"మగాళ్లకేం తెలుసు... తెలివితక్కువ మాటలు... సంబడం... కొత్తలోనే ఏదో ఒక రూటులో కోడలు పిల్లను లొంగదీసుకోకపోతే... ఆనక నెత్తినెక్కుతుంది. కావాలంటే మీ భుజాలమీదెక్కుతుంది. అది పనిచేస్తుంది. సరే మీ మాటే కానీయండి. ఒప్పుకుంటాను. పనిచేయగానే సరిపోదు. (తెల్లబోయాను) ఆ పని చేశాను చూస్కో అని అహంకారంగా చూస్తుంది. అందుకే నాకు అరికాలిమంట నెత్తికెక్కుతుంది... ఆ!"

"అరె... పనిచేస్తే సరిపాయెగదనే?" అయోమయంగా అడిగాను.

"చేస్తుందండీ మహానుభావా... 'చేశాను' అని అహంకారం ప్రదర్శిస్తుంది. అది కూడదంటున్నాను"

నా బుర్ర తిరిగిపోవడం... మా ఆవిడ ఆ పిల్లకు పనిభారాన్ని పెంచడం చకచకా జరిగిపోతున్నాయి. మా ఆవిడ ఓ కుర్చీలో లంకించుకుని, చేతులూపుతూ 'ఆదేశాలు' జారీ చేసే స్థాయి వచ్చేసింది. అయితే ఆ అమ్మాయి ఈ మార్పునేం పట్టించుకోలేదు. మామూలుగానే పనులు చేసుకుపోతోంది. బిత్తరపోవడం మా ఆవిడ వంతయింది. పనిపెంచడం వల్ల ఆ అమ్మాయిని వేధించడం సాధ్యంకాదనే ఆలోచనకూ వచ్చేసింది. ఉన్నట్లుండి రూటుమార్చింది.

"చూడమ్మాయీ... నా పెళ్లైన కొత్తలో మీ మావగారి అమ్మ (అత్తగారు అంటే ఏం పోతుందో) నన్ను పూవుల్లో పెట్టుకుని చూసుకునేది. అబ్బో... నేనంటే ఆవిడకు ప్రాణం. దేనికైనా పెట్టిపుట్టాలంటారు. నన్ను ఏ పనీ ముట్టనిచ్చేది కాదు... అదంతా నా అదృష్టం"

హమ్మదొంగా.. వార్నీ.. ఈ వరసనుండి వస్తున్నావన్న మాట. ఆవిడ సుఖపడడం అంతా ఆవిడ అదృష్టం. అంటే ఈ పిల్ల దురదృష్టవంతురాలు! ఎంత డొంకతిరుగుడు... ఏం దెబ్బ కొడుతున్నావే! అనుకున్నా..

"అయితే అత్తయ్యా... ఎంతైనా నువ్వదృష్టవంతురాలివి. కొత్తలో మీ అత్తగారే అంతా చాకిరీ చేసింది. ఇప్పుడు మావగారు అన్నీ అమర్చిపెడుతున్నారు (హత్తెరి). ఇంతకాలం హాయిగా మీకు జరిగిపోయింది. అందరికీ ఆ రాత ఉండద్దా? ఇప్పుడు నేను కిందామీదా పడిచస్తున్నా. బండెడు చాకిరీ... దేనికైనా నాకు అదృష్టం ఉండాలి కదత్తయ్యా" చాలా సౌమ్యంగా అందా అమ్మాయి.

మా ఆవిడకేం మాట్లాడాలో అర్థంకాక మిర్రిమిర్రి చూస్తోంది.

ఇలా వుందామా...

వి. నాగరత్న

తిరుపతి దేవస్థానం వారు నిర్వహిస్తోన్న సాహితీ సంస్కృతి ఉత్సవాలకు రమ్మని కబురొచ్చినపుడు కొంత ఆశ్చర్యం, కొద్దిగా ఆనందం. ఏడు రోజులా, వెళ్ళాలా, వద్దా... నా ఒక్కదానికైతే వాళ్ళు ఖర్చుపెట్టుకుంటారు, కానీ పాపను వదిలి వెళ్ళే ప్రసక్తిలేదు. మరి కుటుంబసమేతంగా వెళ్ళాలంటే మాటలా? తీరా వ్యయప్రయాసలకోర్చి వెళ్తే ప్రయోజనం వుంటుందా, వుండదా అని తర్జనభర్జనలు పడి చివరికి వెళ్ళాలనే నిర్ణయించుకున్నాను. రొటీన్‌నుండి కాస్త రిలాక్సేషన్ కూడా కావాలనిపించింది.

ఏమైతేనేం తిరుపతి చేరుకున్నాను. ఇక రోడ్లమీద నడుస్తోంటే మైకుల కోలాహలం. 'ఆరేసుకోబోయి పారేసుకున్నాను...' తరహా చౌకబారు పాటలో,

కాలం తిరిగిరాలేదు కదా

లౌడ్‌స్పీకర్ దొరికిందికదాని మాట్లాడే నాన్సెన్సో కాదు... సాహితీవేత్తల ఉపన్యాసాలు. హైదరాబాద్ బస్సుల్లో ఎఫ్ఫెమ్ రేడియోల ప్రభంజనాలతో విసిగిపోయిన నాకు ప్రముఖ రచయితల వాక్చాతుర్యాలతో హాయి కలిగింది. ఎక్కడ చూసినా పండగ వాతావరణం. అడుగడుక్కీ బ్యానర్లు, హోర్డింగులు, నీతిసూత్రాల అక్షరమాలికలు. అవన్నీ చదువుతోంటే తెగ ముచ్చటేసింది. సరే గెస్ట్‌హౌజ్‌కెళ్ళి స్నానపానాదులు ముగించి, కాస్త అలసట తీర్చుకుని బయటపడ్డాం. ఎక్కడికక్కడ స్పీకర్లు వినిపిస్తోంటే ఆడిటోరియం దగ్గర్లోనే కామోసని నడుస్తున్నాంగానీ దాని జాడెక్కడా లేదు. ఆగి ఓ షాపులో అడిగితే మహతి ఆడిటోరియం ఎక్కడో చెప్పారు. ఆటోలో వెళ్దాముకదా, జనాలు కిక్కిరిసి వున్నారు. ప్రోగ్రాముకు సంబంధించిన బానర్లు వేళ్ళాడదీయబట్టిగానీ లేకుంటే కరక్టు ప్లేసుకే వచ్చామా అనే సందేహం కలిగేది. రాజకీయ ప్రముఖుల మీటింగులకు మల్లే ఇసకేస్తే రాలి పడదన్నట్లు జన సందోహం. రాజకీయ సభల్లో ఎక్కువశాతం డబ్బిచ్చి తెప్పించిన బాపతుంటారు. పోతే సినిమావాళ్ళొస్తే ఒకప్పుడు ఎగబడి చూసేవారు. టీవీ ఛానళ్ళు ముమ్మరంగా వచ్చి, గంటగంటకూ షూటింగ్ కవరేజ్‌లు గట్రా ఇస్తోంటే వాళ్ళపై గ్లామరూ తగ్గి ఇప్పుడు ఎదురుగా నడిచొస్తున్నా తలెత్తి కూడా చూట్టంలేదు.

మరిదేంటి? ఒక సాహితీ సదస్సుకు ఇంత జనప్రవాహమా? ఎన్నిసార్లు లిటరరీ మీటింగులకూ, పుస్తకావిష్కరణ సభలకూ వెళ్ళుండలేదు? ఎప్పుడైనా హాలు





నిండిన సందర్భముందా? నిజంగా, నిఖార్సుగా చెప్పాలంటే చాలా పల్చగా, వేళ్ళమీద లెక్కబెట్టగలిగేంత తక్కువమంది వచ్చేవారు. ఎక్కడికక్కడ రకరకాల ఇజాలూ, గ్రూపులు... వచ్చేది చాలా కొద్దిమంది. అందులో వినేవాళ్ళు మరీమరీ తక్కువ. ఆ ఇద్దరూ, ఈ ఇద్దరూ తమ సొంత విషయాలు మాట్లాడుకుంటూ అప్పుడప్పుడూ ఓ చెవేస్తూండటమే తెలిసిన నాకు ఇది కలా.. నిజమా.. అన్పించింది. హాలు నిండటమేగాక బయట షామ్యానాలకింద అమర్చిన టీవీల్లో ప్రోగ్రామును చూస్తూ లీనమైపోయి కనిపిస్తున్నారు. వచ్చినవాళ్ళు కేవలం రచయితలే కాదు. ఎన్నెన్నో వృత్తులు, ప్రవృత్తులవారంతా తరలివచ్చారు. వాళ్ళలో స్కూలు, కాలేజీ పిల్లలు వుండటం మరీ ఆశ్చర్యం కలిగించింది.

అలా ఆవేళ వేళ్ళాడిన అనుభవంతో తర్వాతిరోజు బుద్ధిగా త్వరగా వెళ్ళి హాల్లో సీట్లు సంపాదించుకోగలిగాం. లంచ్‌బ్రేక్‌లో బయటికొచ్చి తర్వాతి ప్రసంగంకోసం తిరిగెళ్తే మళ్ళీ సీట్ ప్రాబ్లం. మొత్తానికి అందరి ప్రసంగాలు వినలేకపోయినా విన్నవరకూ చాలా అపురూపంగా అనిపించింది. మల్లెమాల, ధూళిపాళ, వేటూరి, జె.కె. భారవి, ఓంకార్, ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం, టీవీ9 రవిప్రకాష్, యండమూరి రవీంద్రనాథ్, శ్రీరమణ, సుద్దాల అశోక్‌తేజ, విశాలాంధ్ర రాజేశ్వరరావు, అష్టావధాని గరికపాటి, ఘంటసాల రత్నకుమార్, రావికొండలరావు, ధర్మవరపు సుబ్రహ్మణ్యం... ఇలా ఎందరో వక్తలు అనర్గళంగా మాట్లాడారు. నాలాగే వాళ్ళూ ఆ జనసందోహానికి తమ ఆశ్చర్యానందాలను వ్యక్తపరిచారు. అందుక్కారణమైన టి.టి.డి. ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డిగారిని అభినందించారు.

ఓరోజు నా పక్కన కూర్చున్న టీనేజ్ పిల్లల్ని ఉద్దేశించి "మీరు ఇష్టంగానే వచ్చారా ఇక్కడికి?" అనడిగాను. వాళ్ళ తెలుగు లెక్చరర్‌గారో మరెవరో 'వెళ్ళండిరా, బాగుపడ్తారు' అని బలవంతంగా పంపివుంటారని నా ఉద్దేశం. వాళ్ళలో ఓ కుర్రాడు ముఖాన గంటు పెట్టుకుని "ఇష్టం లేకపోతే మదనపల్లెనుండి మూడున్నర గంటలపాటు ప్రయాణంచేసి వస్తామాండీ?" అన్నాడు. ఆ ఎదురు ప్రశ్నకు నిజంగా భలే ముచ్చటేసింది. ఇక తర్వాతిరోజు రద్దీ కారణంగా కూర్చునే వీల్లేక పెద్దవాళ్ళు బాధపడటంచూసి స్కూలు పిల్లల్ని తరిమేయబోతే వాళ్ళు 'మేమింత ఇష్టంగా వస్తే మమ్మల్నెందుకు వెళ్ళగొడ్తున్నారు?' అంటూ నిలదీసి ఆందోళనచేసిన సంఘటనకైతే మూర్ఛపోయినంత పనే అయింది. ఇక ఏ విరామ సమయంలోనో ఒక్కొక్కళ్ళ సంభాషణలూ వింటోంటే మతి పోయింది. ఈ ప్రోగ్రాములకు రావడానికని తెల్లారుఝామునే లేచి పనులన్నీ ముగించుకొస్తున్న ఇల్లాళ్ళు, ఆఫీసుకు సెలవుపెట్టినవారు కొందరు, సెలవు కుదరక త్వరగా పనులు తెముల్చుకుని పర్మిషన్లుపెట్టి వచ్చిన వారు కొందరు, ఆరోగ్యం సహకరించకపోయినా అవస్తలుపడిమరీ వచ్చిన వృద్ధులు, సినిమాలూ, షికార్లూ అంటూ వెళ్ళక ఈ ఉపన్యాసాలు వినాలనే సదుద్దేశంతో వచ్చిన కుర్రకారు... కృష్ణదేవరాయలనాటి కాలం తిరిగిరాలేదు కదా అనిపించింది.

ఇదంతా చూశాక కరుణాకరరెడ్డిగారిని, ఆయనకు సలహాలిచ్చి, సహకరించినవారిని ఎంత మెచ్చుకున్నా తక్కువే అనిపించింది. పదవులను స్వలాభాలకోసం, తమవారికి చేయూతనివ్వడంకోసం వినియోగించుకునేవారు ఎక్కువ. ఇలా ప్రజల్లో తేవడంకోసం భారీ మొత్తంలో డబ్బు గ్రాంటు చేయించడం, దాన్ని సద్వినియోగం చేసేవారు చాలా అరుదు. మన పరిధిలో మనమూ ఇలాంటి పనేదైనా చేద్దామా?! కనీసం ఓ మంచి సాహితీ సదస్సు ఎవరైనా ఏర్పాటు చేస్తే సొంత పనులు కొన్ని వాయిదా వేసైనా వెళ్ళొద్దామా...

సీరియల్

గొల్లపూడి నారాయణరావు

గతవారం

సంగంవాళ్ళొచ్చి దొంగబుడుగు చుట్టూ నిలబడ్డారు. వాళ్ళందరిచేతుల్లో తుపాకీలున్నాయి. ప్రతాప్‌రెడ్డి దొంగబుడుగు అంచుకొచ్చి నిలబడి వాళ్ళందర్నీ చేతిలో వున్న ఆయుధాలను విసిరేయమని, లేకుంటే ప్రాణాలు దక్కవని బెదిరిస్తూ చెప్పాడు.

(48వ భాగం)

సిపాయిలు, రజాకార్లు అమితమయిన భయంతో వణికిపోతున్నారు. ఏమిచేయడానికి పాలుపోవట్లేదు. నిమిష నిమిషానికి బుడుగులో కూరుకుపోతూనే ఉన్నారు. బందూకులిచ్చి ప్రాణాలతో బయటపడదామనుకున్నారు. ముందుగా హవల్దారు చేతిలోఉన్న తుపాకీని బయటికి గిరాటు పెట్టాడు. తర్వాత అందరూ తమ తమ బందూకులను బయటకు గిరాటు పెట్టారు.

సంగంవారిలో కొందరు బయటపడిన బందూకులన్నింటినీ ఏరి కట్టలుకట్టారు. ఆ కట్టలన్నింటినీ ఎత్తుకుని బయల్దేరారు. వారితోపాటు మిగతా సంగంవారంతా బయల్దేరారు. ప్రతాప్ మాత్రం బురదలో కూరుకుపోతున్నవారిని ఉద్దేశించి "సిపాయ్యోం శెలవ్" అని, అతడూ బయల్దేరాడు.

ఇంతసేపటినుంచి తమను బయటికి లాగుతాడని ఆశించిన సిపాయిలు, రజాకార్లు తెల్లమొగాలు వేశారు. దీనాలాపాలు గావించారు.

"పెతాప్ మారాజ్ మాకీ రక్షించు"

"మాకీ జెరా బయట్కి గుంజవయా"

"మీకీ పున్నెం ఉంటది అయా"

"మీది పేర్ ఎప్పుడూ తల్చుకుంటాం"

ఈ విధంగా కేకలు పెడుతున్నారు. బడేమియా మరింతగా కుమిలిపోతున్నాడు. బురదలో కూరుకపోయి దిక్కులేని చావు చావడానికి అతడి మనసు ఎంతమాత్రం సమ్మతించలేదు. అందువల్ల అతడు పెద్దగా కేకలు వేశాడు. "పెతాప్ మారాజ్, నేను బడేమియానయా. నాకీ బయట్కి గుంజితే నీకీ బోలెడు సాయం చేస్తాను" అంటున్నాడు.

వెళ్లిపోతున్న యాదవరెడ్డి గిర్రున వెనక్కి తిరిగాడు. చరచరా దొంగబుడుగు వద్దకు వచ్చాడు. బడేమియా ముఖంలోకి లైటువేసి పళ్ళు పటపట నూరాడు. "ఒరే బడేమియా, ఇంకా నిన్ను బయటికి గుంజాల్రా? మా అయ్యను నిండు ప్రాణాలతో మంటల్లో వేసి కాల్పించావు గుర్తుందా? నిన్ను మాత్రం ఇప్పుడు ఎందుకు కాల్చి చంపగూడదు?" అని గర్జించాడు. కుడిచేతిలోని పిస్టల్‌ను బడేమియాకు సూటిగా గురిపెట్టాడు.

అంతలోనే ప్రతాప్‌రెడ్డి అక్కడికొచ్చాడు. పిస్టల్‌ను పేల్చడానికి సంసిద్ధంగా ఉన్న యాదవరెడ్డి కుడిచేయి గట్టిగా పట్టుకున్నాడు.

"యాదవ్, నీవు మరీ పిచ్చివాడయిపోతున్నావు సుమా" అన్నాడు.

యాదవరెడ్డి చేయి గుంజుకున్నాడు. కానీ ప్రతాప్ పట్టువదల్లేదు. యాదవరెడ్డి ప్రతాప్‌ను బతిమాలాడు.

"వీణ్ణి ఒకణ్ణి చంపనీ ప్రతాప్. వీడు మా అయ్యను చంపాడు. వీణ్ని చంపితేగానీ మా అయ్యకు ఆత్మశాంతి కలగదు" అన్నాడు.

అతడి పిచ్చిమాటలు విని ప్రతాప్ నవ్వాడు. "యాదవా మన పోరాటం వ్యక్తిగత వైరాల్ని సాధించుకునేది కాదని నీకు తెలీదూ?" అన్నాడు.

"కాదు. కానీ అతడు వ్యక్తిగత వైరంతోనే మా అయ్యను చంపాడు. ఆ వైరంతోనే నేనూ వీణ్ణి చంపుతాను" అన్నాడు యాదవరెడ్డి.

"బాగా ఆలోచించు యాదవా. వాడి మాదిరి కిరాతక చర్యలకు పూనుకున్నప్పుడు మనమూ దుండగీడులమే అవుతాం. వాడినీ వాడి సంస్థనూ మనం నిరసిస్తున్నాం. ఎందుకని?" అని ప్రశ్నించాడు ప్రతాప్.

యాదవకు సమాధానం దొరకక నిట్టూరుస్తూ నిల్చున్నాడు. అంతసేపూ వారిరువురి సంభాషణలు అటు సంగం సభ్యులు, ఇటు రజాకార్లు వింటూనే ఉన్నారు. చివరికి ప్రతాప్ యాదవరెడ్డి చేతిలోని పిస్టల్‌ను తీసి తన జేబులో వేసుకున్నాడు. "యాదవ్, వీళ్లందరూ ఇంకాసేపట్లో బురదలో కూరుకపోయి చచ్చేవాళ్లే. అలాంటివాళ్లతో నీకెందుకు? పద వెళ్లిపోదాం" అన్నాడు. యాదవరెడ్డిని వెంటబెట్టుకుని బయల్దేరాడు. వారితోపాటు సంగం వారంతా కదిలారు.

అంతలోనే వెనుకనుండి రజాకారుల ఆక్రందనలు విపరీతంగా వినవచ్చాయి. ప్రతాప్ వెనుకకు తిరిగాడు. అతడితోపాటు సంగంవారంతా వెనక్కితిరిగారు.

ప్రతాప్ చేలైటును బురదలో వున్నవారివైపుకు వేసి చూశాడు. అప్పటికే వారంతా రొమ్ములవరకు కూరుకుపోయి ఉన్నారు. జాలిగా చూస్తూ నిలబడ్డాడు.

యాదవరెడ్డి కలిగించుకున్నాడు. "ఏమిటి ప్రతాప్? వీళ్లను బయటికి గుంజాలనే ఆలోచిస్తున్నావా? అనడిగాడు తీవ్రంగా.

ప్రతాప్ నవ్వాడు. కానీ మాట్లాడలేదు. అతడలా మాట్లాడకపోవడం మిగతా సంగ సభ్యులందరికీ సందేహకారణమైంది.

"ప్రతాప్ వీళ్లను వెలుపలికి గుంజడానికి వీల్లేదు" అన్నాడు మల్లారెడ్డి.

"వీళ్లు ఇందులో కూరుకుపోయి చావాల్సిందే" అన్నాడు కృష్ణారెడ్డి.

"దుష్టులు, దుర్మార్గులు, వీళ్లకు సహాయం చేయడమా?" అన్నాడు చెన్నారెడ్డి.

ఈ విధంగా సంగసభ్యులందరూ తమతమ అసమ్మతులను ప్రకటించారు. ఒకవైపున బురదలో నుండి రజాకారుల మొత్తుకోళ్లు వినిపిస్తున్నాయి.

"ప్రతాప్ మారాజ్ బుర్దలో కూర్కపోతుండాం"

"మాదీ ప్రానాల్ నిలబెట్టవయా"

"నీ పేర్ తల్చుకుంటాం"

"నీకీ కద్పున పుడ్తా"

"నీదీ రుణం తీర్చుకుంటా" అంటున్నారు. హవల్దారు మాత్రం చేతులెత్తి సలాం చేశాడు.

"పెతాప్ మారాజ్ మాకీ బయట్కీ గుంజవయా, నీదీ మేల్ ఎన్నట్కీ మరవం" అన్నాడు.

ప్రతాప్ వాళ్లను చూసి పూర్తిగా జాలిపడ్డాడు. కానీ ఒకవైపున సంగసభ్యులందరూ పూర్తిగా వ్యతిరేకిస్తున్నందువల్ల ఎటూ తోచని పరిస్థితిలో పడ్డాడు. నాలుగు క్షణాలపాటు తీవ్రంగా ఆలోచించాడు. చివరికి బురదలోనున్న వారందరి వైపుకూ చూశాడు. "సిపాయ్యోం, మీరందరూ చావకుండా ఒక ఉపాయం చెప్తాను" అన్నాడు.

"చెప్పు మారాజ్ చావకుండా బత్కీపోతాం" అన్నారు బురదలో ఉన్న వారందరూ.

"కానీ ఒక్క షరతు" అన్నాడు ప్రతాప్‌రెడ్డి. "మీరు ఇక ఎప్పుడయినా సరే తెలుగుగడ్డలోకి అడుగుపెట్టకూడదు" అన్నాడు తిరిగి.

"మేం బత్కి బయ్టా పడ్తే తెల్గుగడ్డమాట దేవుడెర్గు.. ప్రాణాలున్నంతవరకు ఈ చాయల్కురాం. అల్లాకా కసం పెతాప్ మారాజ్" అన్నాడు రజాకార్లు, సిపాయిలందరూ ఐక్యకంఠంతో.

ప్రతాప్ తలూపి "సరే సిపాయ్యోం, మీ అందరి చేతులూ బార్లాచాపి బురదపై అడ్డువేయండి. మీ ప్రాణాలు మీకు దక్కుతాయి" అన్నాడు. అతడా మరుక్షణమే సంగ సంభ్యులతో కలిసి కటిక చీకటిలో కనిపించకుండా పోయాడు.

* * *

మరునాడు ఉదయం బారెడు పొద్దెక్కింది. చొప్ప దొడ్డిలో పడుకున్న పటేలుకు అప్పుడే మెలకువొచ్చింది. ఎవరికీ కనిపించకుండా రాత్రి తనపై కప్పుకున్న వరిగడ్డినంతటిని తొలగదోశాడు. నెమ్మదిగా నేల ఊనుకుని లేచాడు. ఇంటికి వచ్చాడు.

కానీ ఇల్లంతా బోసికొడుతూ కనిపించింది. మిల్ట్రీ, రజాకార్లు ఎవరూ కనిపించలేదు. రాత్రి వెళ్లినవాళ్లు తిరిగిరాలేదని తలచాడు. ఆ మరుక్షణంలోనే అతడి మనసు కీడును శంకించింది. అడుగుతీసి అడుగు వేయలేకపోయాడు. ఒంటరిగా ఇంట్లోకి ప్రవేశించలేకపోయాడు. విపరీతమైన భయంతో బయటే నిలబడి తచ్చాడుతున్నాడు. అంతలో అతడి బావమరిది జానకిరాంరెడ్డి పరిగెడుతూ అక్కడికొచ్చాడు. అతన్ని చూడగానే పటేలు "ఏమిటి జానకయ్యా పరిగెత్తుకొస్తున్నావ్?" అనడిగాడు.

జానకయ్య ఇంకా రొప్పుతూనే ఉన్నాడు. అతడి నోటిగుండా ఎగ గస వస్తోంది. కాసేపు నిలబడి రొప్పు తీర్చుకున్నాడు. తర్వాత "బంజరుబీటి బలుసుల్లో అన్నీ దెయ్యాలే ఉన్నాయి" అన్నాడు.

"దెయ్యాలేమిటయ్యా జానకయ్యా?" అంటూ నోరు తెరిచాడు పటేలు.

"అవును బావయ్యా, దయ్యాలు తలలు బయటికి వెళ్లబెట్టి పిలుస్తున్నాయ్"

"దెయ్యాలు పిలవడం ఏమిటయ్యా? ఇంతకూ అవి నీకు కనిపించింది ఎప్పుడూ?"

"ఇప్పుడే బావయ్యా. వాటిని చూసేగదా నేను పరుగెత్తుకుని వస్తున్నాను"

"ఇంత పొద్దెక్కిన తర్వాత పగటిపూట దెయ్యాలు కనిపిస్తాయా? అవి నిన్ను పిలిచాయని చెబుతున్నావు. నీ మాటలెలా నమ్మాలయ్యా జానకయ్యా?"



"అబ్బబ్బా నిజంగా పిలిచాయయ్యా బావయ్యా. చెప్తుంటే నమ్మవేమిటి?"

"అయితే నిన్ను అవి పేరుపెట్టి పిలిచాయా?"

"లేదు, ఏయ్ మనిషీ అని పిలిచాయి"

"బాగుంది. నీవు పొద్దున్నే బంజరులోకి ఎందుకెళ్లావు?"

"మా మెరకచేనికి రాత్రి పందుల కాపలాకు వెళ్లి బంజరు బాటన పడివస్తున్నాను. అవి నన్ను పిలిచినయ్. నేను ఉలికిపాటుతో వాటివైపు చూశాను. భూమ్మీదే కనిపించినయ్. ఒకటీ రెండుకాదు. ఇరవై ముప్పైదాకా ఉంటాయ్. వాటిని చూసేసరికి నాకు వణుకు పుట్టుకొచ్చింది. చావుకు తెగబడి కాళ్లకు బుద్ధిచెప్పాను. కానీ వెనుకనుండి "ఏయ్ మన్షీ, ఏయ్ మన్షీ" అని తలలు అరవడం వినిపించింది. తిరిగి చూడకుండానే ఇక్కడికి వచ్చేశాను.

పటేలు ఆలోచనలో పడ్డాడు. కాసేపటికి జానకయ్యవైపుకు చూశాడు. "ఆ తలలు కనిపించింది ఏ ప్రాంతంలో?" అనడిగాడు.

"జోడు తాళ్లు, మర్రి లేదూ? ఆ ప్రదేశంలోనే"

"జానకయ్యా ఆ ఛాయలనే దొంగబుదుగులున్నాయి కదూ"

జానకయ్య బాగా గుర్తుకు తెచ్చుకున్నాడు. "అవును బావయ్యా, దొంగ బుదుగు ఆ ప్రాంతంలోనే ఉందట" అన్నాడు.

"అయితే ఆ దొంగబుదుగులో ఎవరైనా మనుషులు పడిపోయారేమో ననిపిస్తోంది"

"ఆ బుదుగులో పడ్డ మనుషులు ఇంకా బతికుంటారా బావయ్యా? లోగడ దానిలో పడి ఎంతోమంది చచ్చిపోయారు. అదీగాక, ఆ బుదుగు సంగతి మన గ్రామం వాళ్లకు, చుట్టుపక్కల గ్రామాలవాళ్లకు బాగానే తెలుసు. దాంట్లో ఎందుకు పడ్తారు? పడ్డవాళ్లు చావకుండా ఎందుకుంటారు?"

"అదికాదోయ్. రాత్రి సంగంవాళ్లు వస్తున్నారని తెలిసింది. మిలట్రీ, రజాకార్లు అందరూ ఊరి వెలుపలకు కాపుకు వెళ్లారు. వెళ్లిన వాళ్లు ఇంతవరకూ రాలేదు. నీవు చెప్పినదాన్ని బట్టి ఆలోచిస్తే వాళ్లే దొంగబుదుగులో పడ్డారేమో ననిపిస్తోంది"

"అయితే ఇంకేం? వాళ్లే అయివుంటారు బావయ్యా"

తర్వాత ఇద్దరు ఒకరి ముఖం ఒకరు చూసుకుంటూ నాలుగు క్షణాలపాటు నివ్వెరపాటుతో నిలబడ్డారు.

కాసేపటికి "మోకులు, పగ్గాలు సరిచేసి పదిమంది మనుషులను పోగుచేసుకురా. బతికి ఉంటే అందర్నీ బయటికి గుంజివేయిద్దాం" అన్నాడు పటేలు.

అప్పటికప్పుడే జానకిరాంరెడ్డి వాడకు వెళ్లాడు. వెట్టి వాళ్లందరినీ కొట్టుకువచ్చాడు. పగ్గాలు, మోకులు తీసుకుని బంజరు బీటిలోకి అందరూ బయల్దేరారు. పావుగంటలో దొంగబుదుగున్న ప్రదేశాన్ని సమీపించాడు. జానకిరాంరెడ్డి చెప్పిన మాదిరిగానే దొంగబుదుగు నిండా తలలు కనిపిస్తున్నాయి. గుర్తుపట్టడానికి వీలులేకుండా తలలనిండా సవిటబురద ఉంది. పటేలు దేహం జలదరించింది.

అంతలోనే "అరె, జల్దీ బయట్కీ గుంజించవయా పటేల్" అన్నాడు హవల్దారు. అతని మాటలను బట్టి హవల్దారని పటేలు గుర్తించాడు. వెంటనే తన వెంట వచ్చిన వెట్టివాళ్లను బురదలోనున్న వారందరినీ గుంజమని ఆజ్ఞాపించాడు.

(ఇంకా వుంది)

క్యాంపస్ ఛాట్

కె శివలీల



ఎంజాయ్ x లిమిట్స్

"ఈ రోజును... కాదు, కాదు ఈ క్షణాన్ని ఎలా ఎంజాయ్ చేయాలో నేర్చుకో..."
"ఎవరో ఏదో అనుకుంటారని నీ ఆనందాన్ని దూరం చేసుకుంటావెందుకు?"
"హేయ్... క్యా సోచ్ రహా హై... లెట్స్ ఎంజాయ్ యార్..."
"జీవితంలో అన్నీ ఎంజాయ్ చేయాలి... కానీ లిమిట్స్‌లో..."

'ఇలాంటి మాటలు ఈ రోజుల్లో కామన్!' అది మీ దృష్టిలో... కానీ ఓ అమ్మాయికి తన కొత్త స్నేహితుల మాటలు చాలా కొత్తగా అనిపించాయి. అంతేకాదు... "నేనేదైనా మిస్సవుతున్నానా?" అని పునరాలోచించేలా చేశాయి. ఓపక్క ఎంజాయ్ చేయాలి... మరోపక్క లిమిట్స్ దాటకూడదు... ఇదే మాట ఆమె చెవుల్లో కొన్ని రోజులవరకూ గింగురుమంది. అదెలా సాధ్యం? ఆమె ఆలోచనలకందలేదు. 'అన్నీ ఎంజాయ్ చేయాలన్న ఆలోచనవచ్చేది లిమిట్స్ దాటిన తర్వాతే కదా... నువ్వలాంటి పిచ్చిమాటల్ని పట్టించుకోకు... ఆన్‌లైన్‌ఫ్రెండ్స్... డిఫరెంట్ కలర్స్‌లో ఉంటారు... వారి మాటల్నే పట్టుకుని వేలాడితే... ఇక నువ్వు చదివినట్టే... గోల్డ్‌మెడల్ సాధించినట్టే...' కొందరి స్పందన విన్న తర్వాత ఆమె మనసు కుదుటపడింది. 'హమ్మయ్య...' అనుకుంది. చదువుపై మనసు లగ్నం చేసింది.

ఎంజాయ్ వర్సెస్ లిమిట్స్‌కు నిర్వచనం... నిర్వచించే వ్యక్తిపై ఆధారపడి ఉంటుంది. అవును! కొందరి దృష్టిలో సోషియల్ నైట్‌అవుట్‌లు, పార్టీలు, పబ్‌లలో గడపడం ఆనందాన్నిస్తే... మరికొందరి కోణంలో ఒంటరిగా కూర్చుని ఎఫ్ఎం వినడం సంతృప్తినిస్తుంది. ఒకరి భావాలు మరొకరికి విచిత్రంగా అనిపించడం సహజమే. 'అలాని వారిని వదులుకుంటామా? అలాంటి వెరైటీ భావాలున్న వ్యక్తులతోనే ఫ్రెండ్‌షిప్ చేయాలి. అప్పుడే థ్రిల్... దాన్నీ మేం ఎంజాయ్ చేస్తాం' అంటోంది నేటి యువత.

"నా స్నేహితుడు శరత్ దృష్టిలో ఎంజాయ్ అంటే... పార్టీలే! ఫ్రెండ్స్‌తో ఉన్నాను... డే అండ్ నైట్ పార్టీ అంటే చాలు... డ్రింక్‌పార్టీ అని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఓరోజు అర్ధరాత్రి నాకు ఫోన్ చేశాడు. ఫుల్‌గా డ్రింక్‌చేసి, బైక్‌లో దూసుకుపోతూ... గాళ్‌ఫ్రెండ్‌తో కబుర్లు చెబుతుంటే ఎంత థ్రిల్‌గా ఉంటుందో ఇప్పుడు తెలుస్తోందినాకు... ఇలా సాగుతున్నాయి అతని మాటలు. డ్రింక్‌చేసిందిగాక, మాట్లాడుతూ డ్రైవ్ చేస్తున్నావా? అంటే... పర్లేదు యాక్సిడెంటయినా నీకు ఆన్‌లైన్‌లోనే తెలుస్తుందిగా... జోక్ చేశాడు. నీకేం తెలుసు తాగడంలోని మజా. మేమంతా తాగుతాం, తన్నుకుంటాం, తిట్టుకుంటాం అంతా తాత్కాలికమే. వెంటనే కలిసిపోతాం. ఆ సమయంలో అందరం నిజాలు చెప్పుకుంటాం... "అవునా... అయితే నువ్వు కొంచెం తక్కువ తాగి వాళ్లమాటలు వింటే పోలా... వాళ్ల సీక్రెట్సన్నీ నీకు తెలుస్తాయి" అతని మాటల్ని అడ్డుకుంటూ అన్నాన్నేను. "ఛ... అది చాలా తప్పు... నేనలాచేయను..." అన్నాడతను సిన్సియర్‌గా. "అబ్బో... అయినా నువ్వు తక్కువగా తాగాలంటే ముందు నిన్ను నువ్వు కంట్రోల్ చేసుకోవాలిగా..." అంటూ ఫక్కున నవ్వాన్నేను. అతనదేం పట్టించుకోలేదు. "ఓరోజు ఫుల్‌గా డ్రింక్ చేశాను. దార్లో చిన్ననాటి స్నేహితుడు కనిపించాడు. అంతే... మళ్లీ తాగాం... అంత మత్తులోనూ నేను డ్రైవ్ చేశాను. నా వెనుకున్న స్నేహితుడు ఇంకా స్పీడ్‌గా పోనీరా అంటూ బూస్టింగ్ ఇస్తూనే ఉన్నాడు. ఎలాగోలా క్షేమంగా రూం చేరాం. మళ్లీ ఎప్పుడూ అలా తాగే ఛాన్సరాలేదు. నా జీవితంలో అదో మధురమైన మర్చిపోలేని రోజు...' ఇవీ శరత్ మాటలు. ఏంచేస్తాం... చూసే దృష్టిని బట్టి ఎంజాయ్‌మెంట్ ఉంటుంది. అతని దృష్టిలో తాగడమే ఎంజాయ్ అంటోంది ఇంజనీరింగ్ విద్యార్థిని మాలతి. తాగుబోతుతో స్నేహమేంటి అని మీరడిగితే... 'ఆ ఒక్క వీక్‌నెస్ కారణంగా అతని స్నేహాన్ని నేనెందుకు వదులుకోవాలి?' అని ప్రశ్నిస్తుంది మాలతి. 'డ్రింక్‌చేసినా... తన లిమిట్స్ ఏంటో అతనికి తెలుసు. ఎప్పుడూ అతిగా, కించపరిచే విధంగా నాతో మాట్లాడలేదు. ఇదే అతనితో నేను మాట్లాడ్డానికి కారణం' అంటోందా అమ్మాయి.

"నాకు ఇష్టమైన వ్యక్తి, నాకోసం ఫోన్ చేసి, మాట్లాడిన క్షణాలను నేను ఎంతో ఎంజాయ్ చేస్తాను" అని స్వప్న చెబుతోంటే... "మా హాస్టల్‌మేట్స్‌తో ఊటీలో గడిపిన రోజులు నాకెంతో మధురం" అంటోంది స్వరూప.

మరి సైకాలజీ విద్యార్థిని వినోద అభిప్రాయమేంటంటే...

"ఏంటీ... మనిద్దరమా... చాల్లే ఎవరైనా వింటే నవ్వుతారు. ఆ ప్రదేశాలన్నీ ఓన్లీ ఫర్ కపుల్స్... నీ కంత సీన్లేదుగానీ నువ్వెళ్లి పుస్తకం తీసుకుని చదువుకోమ్మా..." ట్యాంక్‌బండ్‌కెళ్దామా...అని నా స్నేహితురాలు సంధ్యతో అన్నప్పుడు ఆమె మాటలివి. ఎక్కడికైనా వెళ్లాలంటే ఆపోజిట్ సెక్స్‌తోనే వెళ్లాలా? అబ్బాయిల్లోనే కాదు కొంతమంది అమ్మాయిల్లోనూ ఇలాంటి భావనే చోటుచేసుకుంటోంది. ఆ తర్వాతి పరిణామాలు ఎవరూ ఆలోచించట్లేదు. నా దృష్టిలో ఎంజాయ్‌మెంట్‌కు ఓ నిర్వచనం అంటూ లేదు. ఫలానా దాని వల్లే నేను ఆనందాన్ని అనుభవించాలి అన్నది నా పాలసీ కాదు. చేసే ప్రతి పనినీ ఎంజాయ్‌చేస్తేనే మనం ఆనందంగా ఉండగలం" అంటోంది వినోద.

"పుస్తకాలు చదవడం, మ్యూజిక్ వినడం, ఇక ఫ్రెండ్స్‌తో ఎంజాయ్ చేయడం... 'నీ హాబీసేంటి?' అని మా ప్రొఫెసర్ అడిగినప్పుడు నా సమాధానమిది. 'ఎంజాయ్ చేయడం... అదొక హాబీనా... ఈ రోజుల్లో ఎవ్వర్ని కదిపినా ఇలాంటి మాటలే. జీవితంలో స్థిరపడాలన్న విషయం ఎవరికీ పట్టదు. నువ్వు ఎలాంటి ఎంజాయ్‌మెంట్‌ను కోరుకుంటున్నావో నాకర్థం కావట్లేదు.....' అంటూ మా మామ్ ఓ పెద్దక్లాసు తీసుకుంది. అక్కడున్న సీనియర్స్ అందరూ ముసిముసిగా నవ్వుకుంటున్నారు. నేనన్న మాటలో ఏం తప్పుందో నాకేం అర్థంకాలేదు" అంటూ పెదవి విరిచింది మాధవి.

"ఎప్పుడూ పుస్తకాలు ముందేసుకుని కూర్చుంటావ్. కాలేజీ, లైబ్రరీ, బుక్స్ ఇవి తప్పితే వేరే ప్రపంచమే నీకు తెలీదా... బయటి ప్రపంచాన్నీ చూడాలమ్మా... ఇప్పుడు కాకపోతే మరెప్పుడు తెలుసుకుంటావ్..." ఎక్స్‌కర్షన్‌కు రావాలనుకోవడంలేదు అని ఓ అమ్మాయి చెప్పినప్పుడు ప్రొఫెసర్ స్పందించిన తీరిది. ఈ మాటలు వింటే మీకేమనిపిస్తోంది? ఎంజాయ్ చేయాలి కానీ లిమిట్స్‌లో అనేనా?!

సినిమా కబుర్లు

సినీనటి

తెలంగాణా శకుంతల

చెప్తోన్న కబుర్లు...

చందు

వాయిస్‌తో సినిమా ఫీల్డ్‌ని ఏలుతున్నా

నాటకాలాడేవారు సినిమాలకి పనికిరారని విన్నాను. దీనిపై నేను కొంత స్టడీ చేస్తే నిజమేననిపించింది. ఎందుకంటే నాటకంలో అభినయంగానీ, వాచకంగానీ చాలా హెవీగా ఉంటుంది. స్టేజ్ ముందు నాలుగైదు వేలమంది ప్రేక్షకులుంటారు. నా ఎక్స్‌ప్రెషన్స్, డైలాగ్స్ ఎక్కువ మోతాదులో ఉంటేగానీ వాళ్ళందరికీ అనదు. నాటక రంగానికి వాయిస్ ముఖ్యం. ఈరోజు నేను సినిమా ఫీల్డుని ఏలుతున్నదీ ఆ వాయిస్‌తోనే. సినిమాల్లో సన్నివేశాన్ని క్లోజప్‌లో తీసినపుడు నాటకంలోలాగా కాకుండా ఎక్స్‌ప్రెషన్‌ని కొంత తగ్గించి చేయాలి.

సూర్యాకాంతమ్మను తలచుకుని నటించా...

నా అభిమాన నటీమణులు సూర్యాకాంతం, సావిత్రిగార్లు. సూర్యాకాంతమ్మ ఎడంచేతిని తిప్పుతూ టకటకా డైలాగ్స్ చెబుతుంటే చప్పట్లు కొట్టనివారు ఎవరుంటారు? సూర్యాకాంతమ్మగారి క్యారెక్టర్ బోర్ అన్న కామెంట్ ఎప్పుడైనా విన్నామా? అసలావిడది ఎంత చక్కటి పేరు. మనమెక్కడన్నా సూర్యాకాంతం అన్న పేరు విన్నామా? ఆడపిల్ల పుడితే సూర్యాకాంతం అని పేరు పెట్టుకోవడానిక్కూడా భయపడ్డారు. ఎవరన్నా గట్టిగా, దబాయించి మాట్లాడితే... 'అయ్‌బాబోయ్! ఆవిడేంటండీ, సూర్యాకాంతంలా విరుచుకు పడిపోతోంది?' అంటారు. ఆమె ప్రభావం జనాలమీద ఎంతుందో అనడానికి ఇదొక నిదర్శనం. 'నీ స్నేహం' లాంటి సినిమాల్లో సూర్యాకాంతం తరహా పాత్రలు పోషించాల్సి వచ్చినపుడు ఆమెని తలచుకుని చేశాను. కె. రాఘవేంద్రరావుగారి దర్శకత్వ పర్యవేక్షణలో యస్.యస్. రాజమౌళిగారు దర్శకత్వం వహించిన 'శాంతి నివాసం' టీవీ సీరియల్లో నటించాను. దాంట్లో నా పాత్ర పేరు కాంతం. సూర్యాకాంతంలాగా ప్రతి సన్నివేశంలోనూ ఏదో ఒకటి తింటూ కనబడతాను. వేరే సినిమా షూటింగ్స్ అప్పుడు భోజనం సమయంలో తింటూ ఉంటే సీరియల్లో లాగా మీకెప్పుడూ ఇదే పనా' అని ఆటపట్టించేవాళ్లు. ఓ పెద్దాయన వచ్చి సీరియల్లో 'కాంతం అని పెట్టుకున్నావ్ మొదటి రెండక్షరాలు వదిలేశావే?' అన్నారు. కాంతం, మొదటి రెండక్షరాలేంటని అర్థంకాలేదు. 'ఓహో.. సూర్యాకాంతం కాబోలని తర్వాత బల్బు వెలిగింది.

పురుషాధిక్యతను నేనూ ఫేస్ చేశా...

నా సినిమా కెరీర్‌లో పురుషాధిక్యత అన్న ప్రాబ్లమ్ ఎప్పుడూ ఎదురుకాలేదు. అది సమాజంలో ఉంది కదా! అంటే... ఖచ్చితంగా ఉంది. చాలామంది ఆడవాళ్ళు ఈ ప్రాబ్లమ్‌ని ఫేస్ చేస్తూనేవున్నారు. నేను కూడా. నాది ప్రేమ వివాహం. మావారు రంగస్థల నటుడు, దర్శకుడు కూడా. మాకొక అబ్బాయి, అమ్మాయి. బాబు సి.ఏ చదువుతున్నాడు. పాప బి.యస్.సి కంప్యూటర్స్ చేసింది. పెళ్ళి చేశాం. ఇద్దరు మనవరాళ్ళు. ఇంచుమించు నా భర్తతో కూడా పురుషాధిక్యత సమస్యను ఫేస్ చేశాను. (అ,ఆలు నుంచి బి.ఏ వరకు చదవాలి కదా... ఆమె బి.ఏ. పట్టా ఎందుకు అందుకోవాలి? ఇంకా అ,ఆల దగ్గరే ఉండాలి అనుకుంటే ఎలా?) అలాంటి ఆధిక్యతే మా ఇద్దరి మధ్యా చోటుచేసుకున్నా ప్రస్తుతం మేం హ్యాపీగానే ఉన్నాం. ఓ చిన్నపాటి ఇగోతో అభిప్రాయభేదాలొచ్చినా నేనీ స్థాయికి రావడానికి నా భర్త ప్రోత్సాహం ఎంతైనా ఉంది. తెలుగు ఇంత స్పష్టంగా మాట్లాడుతున్నానంటే నాకు తెలుగు నేర్పిన గురువుల్లో మావారూ ఒకరు. సినిమా ఫీల్డే కాకుండా పురుషాధిక్యత అనేది అన్ని చోట్లా ఉంటుంది. కాకపోతే సినిమా ఫీల్డ్ గురించే ఎక్కువ ఎందుకు మాట్లాడుకుంటారంటే ఇదొక గ్లామర్ ప్రపంచం. సినిమావాళ్ళు ఏం చేస్తున్నారన్న కుతూహలం ప్రతి ఒక్కరికీ ఉంటుంది కాబట్టి మేమెక్కువగా బయటికొస్తాం.

దంపతులిద్దరిలో అర్థం చేసుకునే గుణం ఉండాలి

ప్రేమ అనేది చాలా పవిత్రమైంది. అది భగవంతునితో సమానం. తల్లి ప్రేమ... అన్న ప్రేమ... చెల్లి ప్రేమ... బిడ్డ ప్రేమ... భర్త ప్రేమ... ఏదైనా కావచ్చు. ఎన్ని రకాల ప్రేమలున్నా ప్రేమ ప్రేమే. చాలామంది ప్రేమికులు ప్రేమే జీవితం అనుకుంటారు. జీవితంలో ప్రేమ ఒక భాగం మాత్రమే. ప్రేమే జీవితం కాదు. నేనెంతో అనుభవంతో చెబుతున్న మాటలివి. భార్యాభర్తల బంధం అనేది పువ్వుకి, దారానికి ఉన్న సంబంధం లాంటిది. ఇద్దరికీ అర్థం చేసుకునే గుణం ఉండాలి. అపార్థాలకు తావుండకూడదు. గొడవ పెట్టుకోవాలని మనసులో ఉంటే తుమ్మినా, దగ్గినా గొడవ పెట్టుకోవచ్చు. గొడవ పెట్టుకోవాలన్న ఉద్దేశమే లేనప్పుడు భర్త ఏమన్నా భార్య సహిస్తుంది. అలాగే భార్య ఏమన్నా భర్త భరిస్తాడు.

మళ్ళీ జన్మంటూ ఉంటే... ఆడపిల్లగానే... నటిగానే...

భగవంతుడు నాకు మరో జన్మంటూ ఇస్తే మళ్ళీ ఆడపిల్లగానే, నటిగానే పుట్టించాలని కోరుకుంటాను. పురుషాధిక్య సమాజంలో ఎంచక్కా మగ పిల్లాడిలా పుట్టాలని కోరుకోను. ఎందుకంటే నా కాళ్ళమీద నేను నిలబడ్డాను. 'తెలంగాణా శకుంతల'గా పిలిపించుకుంటున్నాను. చరిత్ర పుటల్లో నాకంటూ ఒక పేజీ ఉండాలనుకునేదాన్ని. అలాగే ఉంది. అంతకంటే సంతోషం ఏముంటుంది?

రూపాయి విలువ తెలిస్తే మనస్తత్వం మారదు

కష్టపడి పైకొచ్చినదాన్ని కాబట్టి, రూపాయి విలువ తెలిసినదాన్ని కాబట్టి నాలో మార్పు రాలేదు. రంగస్థలంపై నటించే రోజుల్లో తక్కువ డబ్బులొచ్చాయి. ఇప్పుడు లక్షలొచ్చినా నాలో ఏమాత్రం మార్పు కనబడదు. నా ఆలోచనల్లో, చివరికి వస్త్రధారణలో కూడా మార్పు రాలేదు. ఎందుకని మీరడగొచ్చు.. ఇవాళ లక్షలు సంపాదిస్తున్నాను కాబట్టి రూపాయి విలువ తెలీదు అనుకోవడం పొరపాటు. రూపాయి విలువ తెలిస్తే లక్షలు కాదు కోట్లు సంపాదించినా మనస్తత్వం మారదు. రూపాయి విలువ తెలీకపోతేనే మనిషిలో మార్పొస్తుందని నేను నమ్ముతాను.

నా బల... బలహీనతలు...

నేను మంచి రంగస్థల నటిని, అలాగే సినీ నటిని కూడా అన్నదే నా బలం. దీని వెనకాల నా తల్లి ప్రోత్సాహం ఎంతో ఉంది. ఆవిడ నా బలం. నా సక్సెస్ నాకు బలం. కళ్ళముందు జరుగుతున్న అన్యాయాన్ని తట్టుకోలేకపోవడం, అబద్ధం చెబితే కోపం రావడం నా బలహీనతలు. నేను సినిమాల్లో వేసేవి ఎక్కువ విలన్ పాత్రలే. అక్కడ నేనే అన్యాయం చేస్తుంటాను. కానీ నిజ జీవితంలో అది భరించలేను.

యండమూరి వీరేంద్రనాథ్‌గారు రాసిన 'కుక్క' నాటకాన్ని అదే పేరుతో 1980లో సినిమాగా తీశారు. ఉత్తమ నటిగా నంది అవార్డు తీసుకున్నాను. 1983లో బి. నరసింగరావుగారు తీసిన 'రంగుల కల' చిత్రంద్వారా ఉత్తమ సహాయ నటి అవార్డు పొందాను. 'స్వర్ణక్క' చిత్రానికి ఉత్తమ క్యారెక్టర్ నటిగా నంది అవార్డు నందుకున్నాను.



హలో చిన్నారులూ_ఈ పాద ముద్రల గోలేంటి? అనుకుంటున్నారా! అదేనర్రా! ఇంగ్లీషులో ఫుట్‌ప్రింట్స్ అంటారు. ఇక్కడ ఒక వరుసలో జంతువులు, పక్షులు మరో వరుసలో వాటికి సంబంధించిన పాద ముద్రలు వున్నాయి. మీరేం చెయ్యాలంటే... వాటిని జతపరచాలి. మరి రెడీనా!



ఎవరి పాదం ఏదో!

పక్షులతో పాప

నేస్తాలూ ...పై బొమ్మ చూశారుగా. ఏం అనిపిస్తోంది? "పక్షులు బోలెడన్ని గుంపుగా వెళ్తూ కనిపిస్తున్నాయి. అలా చూస్తుంటే ఎంత బాగుందో" అనేనా. కానీ ఇక్కడో వి'చిత్రం' వుందర్రా! అదేంటంటే... ఆ పక్షుల గుంపులోనే ఓ పాప బొమ్మ వుంది. అంటే చిత్రంలో 'చిత్రం' అన్నమాట. కనిపించిందా! లేదా! మరైతే పుస్తకాన్ని కాస్త దూరంగా పెట్టుకుని చూడండి. ఇట్టే తెలిసిపోతుంది. అవునా! అందుకు ఆర్టిస్టు అంకుల్‌ని అభినందించాల్సిందేకదూ. మరైతే ఆలస్యం ఎందుకు! చప్పట్లు చరచండి.

క్యాండిల్ స్టాండ్

క్రాంతి



హాయ్ ఫ్రెండ్స్! క్రిస్మస్ అనగానే గుర్తొచ్చే వాటిల్లో కొవ్వొత్తులు ముఖ్యమైనవి. వీటిని మనం విడిగా కూడా వాడుతుంటాం. సాధారణంగా కొవ్వొత్తులను స్టూల్ మీదనో, ఏదైనా చిన్న ప్లేట్ మీదనో పెడ్తుంటాం. అలా కాకుండా క్యాండిల్ స్టాండ్ మీద పెట్టామనుకోండి. చూడ్డానికి చాలా బావుంటుంది. స్టూల్ మీద మైనం మరకలు లేకుండానూ ఉంటాయి. అవునా. మరి ఆ క్యాండిల్ స్టాండ్ కొనాలంటే చాలా ఖర్చవుతుంది. అదేదో మనమే చేసేస్తే....! మరి ఎలా చేయాలో చదవండి.

ఏమేం కావాలంటే... కాస్త వెడల్పుగా వుండే సీసా మూత, విరిగిన లేదా చిన్నగా వున్న కొవ్వొత్తులు.

ఎలా చేయాలంటే... ముందుగా గుండ్రంగా వున్న సీసా మూతను తీసుకోండి. అందులో విరిగిపోయిన కొవ్వొత్తులు వేసి కరిగించండి. మైనం మొత్తం కరిగిన తర్వాత అందులోని దారం పోగులను తీసేయండి. కాసేపటికి మైనం చల్లబడుతుంది. ఇప్పుడు నేల మీద మైనం వున్న సీసా మూతను తిరగేసి కొట్టండి. మూత ఆకారంలో వున్న మైనం ఊడి వస్తుంది. ఒకవేళ రాకపోతే మూత అడుగువైపున కొద్దిగా వేడి చేయండి. అప్పుడు త్వరగా ఊడి వస్తుంది.

ఇంకాస్త ఎక్కువ మైనాన్ని తీసుకోండి. దాన్ని దీర్ఘచతురస్రాకారపు దిమ్మెలా తయారుచేయండి. దీన్ని కాస్త వేడి చేసి, ఇందాకటి మైనం మూత మీద పెట్టండి. పైవైపున కూడా వేడి చేసి, చేత్తో చిన్న గుంటలా చేయండి (3వ బొమ్మ). అలా చేస్తే... కొవ్వొత్తి చక్కగా నిలుస్తుంది. బాగా ఆరిన తర్వాత కొవ్వొత్తిని వెలిగించి, స్టాండ్ మీద అమర్చండి. క్యాండిల్ స్టాండ్ రెడీ.

(గమనిక: స్టాండ్ తయారీకి మైనం కంటే ప్లాస్టిసైన్ (Plasticine) అనే పదార్థం బాగా పనికొస్తుంది. అది కొనాలంటే కొంచెం ఖర్చవుతుంది. కాబట్టి మనకు అందుబాటులో వుండే మైనం, మట్టి, చెక్కముక్కలతో చేస్తే బావుంటుంది.)





ఇ.అపర్ణకుమారి, 4వ తరగతి,
గుమ్మలక్ష్మీపురం, విజయనగరం జిల్లా.



కె.పవన్, 8వ తరగతి,
నికేతన్ శ్రీవిద్య పబ్లిక్ స్కూల్,
రేణిగుంట, చిత్తూరు జిల్లా.

జె.కిషోర్,
7వ తరగతి,
ఎ.పి.ఎస్.డబ్ల్యు.ఆర్ స్కూల్,
'ఎ' సెక్షన్,
సిరిపూర్,
ఆదిలాబాద్ జిల్లా.



దారి కనుక్కుంటారా...

ఫ్రెండ్స్! పైన ఓ కోడిపుంజు వుంది. అది చాలా వెరైటీగా వుందికదూ. అందులో బోలెడన్ని గజిబిజి దారులున్నాయి. మీరేం చెయ్యాలంటే...దాని తలమీదనుంచి బయలుదేరి కింద కాళ్ల దగ్గరనుంచి బయటకు రావాలి. ప్రయత్నించి చూడండే.

చుక్కలు కలిపేద్దాం

పిడుగులూ ... కింది బొమ్మలో ఓ నేస్తం వున్నాడు. కనిపించాడా! ఓ వాడు చుక్కల్లో చిక్కుకుని వున్నాడుకదూ. అందుకే మీకు వెంటనే అగుపించలా. మీరేం చెయ్యాలంటే... చుక్కల్ని వరుసగా కలిపెయ్యండి. అప్పుడు వాడు మీకు ఎంచక్కా కనిపిస్తాడు. అంతేకాదు. వాడు ఎందులో ప్రయాణం చేసి మీకోసం వస్తున్నాడో కూడా కనిపిస్తుంది. అప్పుడు మీరు వాడితో హాయిగా ఆడుకోవచ్చు. మరి ఆలస్యం ఎందుకర్రా! వెంటనే పెన్నో, పెన్సిలో తీసుకుని మొదలెట్టండీ...



అట్టమీది కథ

ఆర్‌టిసి పరుగుతో డైమండ్ జూబ్లీ

సిహెచ్.వి.వి.రఘుబాబు

దేశంలోనే అతిపెద్దదైన ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ (ఎపిఎస్ఆర్‌టిసి) 75 సంవత్సరాలు పూర్తిచేసుకుని డైమండ్ జూబ్లీ ఉత్సవాలను జరుపుకుంటోంది. గిన్నీస్‌బుక్‌లో చోటు చేసుకున్న ఈ సంస్థ దేశంలోనే తనకంటూ ఒక ప్రత్యేకత నిలుపుకుంది. ఇరవై ఏళ్లుగా ఇంధన పొదుపులో అన్ని రాష్ట్రాల్లోకెల్లా ముందంజగా ఉంది. ఆర్‌టిసి ఎన్నో మైలురాళ్లను దాటుకుంటూ, మలుపులు తిరుగుతూ తన ప్రస్తానాన్ని కొనసాగిస్తోంది. ప్రపంచబ్యాంకు కన్ను దీనిమీద పడటంతో ఆర్‌టిసి ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోంది. బ్యాంకు పుణ్యమా అని అది పెట్టిన షరతులను తుచ తప్పకుండా అమలు చేస్తున్న ప్రభుత్వాలు ఆర్‌టిసిని నిర్వీర్యం చేస్తూ, దాన్ని ప్రైవేటీకరణ దిశగా నడిపిస్తున్నాయి.

చరిత్ర చూస్తే..

నైజాం నవాబుల పాలనలో 1932లో మొదటిసారిగా నిజాం స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు డిపార్ట్‌మెంట్ (ఎన్ఎస్ఆర్‌టిడి) ఏర్పడింది. అప్పుడు 127 బస్సులతో, 166 మంది కార్మికులతో దీన్ని ప్రారంభించారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 1950లో కేంద్రప్రభుత్వం రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తూ ఆర్‌టిసి యాక్టును పార్లమెంట్‌లో ఆమోదించింది. ఈ చట్టానికి లోబడి 1958 జనవరి 11వ తేదీన ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ (ఎపిఎస్ఆర్‌టిసి) ఏర్పాటైంది. ఆ సమయంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 16 డిపోలు, 609 బస్సులతో ప్రారంభించబడింది. 5,081 మంది కార్మికులను నియమించారు. ఈ సంస్థ ప్రారంభ మూలధనం 1.82 కోట్ల రూపాయలు.

క్రమేణా జరిగిన మార్పులు..

కాల క్రమేణా ఆర్‌టిసిలో ఎన్నో మార్పులు చోటు చేసుకున్నాయి. 1960-61 ఆర్థిక సంవత్సరం నుండి క్రమంగా బస్ రూట్లు జాతీయకరణ ప్రారంభమైంది. అప్పటి రాష్ట్రప్రభుత్వం జిల్లాల వారీగా బస్ రూట్లను జాతీయకరణ చేసుకుంటూ వచ్చింది. అలా 1975 వరకూ జరిగింది. అనంతరం జాతీయకరణ దాదాపుగా నిలిపివేసింది. అయితే విశాఖపట్నంలో సిటీ బస్సులవల్ల ప్రమాదాలు పెరగడంతో అక్కడి ప్రజలు మూడు నెలలపాటు ఆందోళన చేశారు. ఈ ఉద్యమాలకు ఆంధ్రాయూనివర్సిటీ విద్యార్థులు ముందు భాగాన ఉన్నారు. ఆ ఉద్యమానికి నాయకత్వం వహించిన వారిలో ఎస్ఎఫ్ఐ నాయకులు బివి రాఘవులు కూడా ఉన్నారు. ఈ ప్రజా ఉద్యమానికి తలొగ్గిన అప్పటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి విశాఖపట్నంలోని ప్రైవేటు యాజమాన్యాల చేతుల్లో ఉన్న సిటీబస్ రూట్లను జాతీయం చేశారు. అదేవిధంగా 1984 ప్రాంతంలో విజయవాడలో కూడా విశాఖపట్నం తరహాలోనే ప్రమాదాలు పెరిగిపోవడంతో అక్కడి ప్రజలు కూడా ఉద్యమాలు, ఆందోళనలు చేశారు. సిటీబస్‌లను జాతీయం చేయాలని ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో ఎట్టకేలకు విజయవాడలోని ప్రైవేటు సిటీబస్‌ల జాతీయం అప్పటి ప్రభుత్వానికి తప్ప లేదు. తదుపరి ప్రైవేటు ఆపరేటర్ల పోటీ ఎక్కువై, అక్రమ రవాణాను ప్రారంభించడంతో 1987లో ఆర్‌టిసికి నష్టాలు వాటిల్లాయి. దీన్ని దృష్టిలో ఉంచుకున్న అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఆర్‌టిసిని పరిరక్షించాలనే ఉద్దేశ్యంతో 1987లో రాష్ట్రంలోని మిగిలిన రూట్లను కూడా జాతీయం చేశారు. 1975 తరువాత నిలిచిపోయిన జాతీయకరణ, తిరిగి 1987లోనే చేసినట్లైంది. దీంతో రాష్ట్రంలో బస్ రూట్లు 95 శాతం జాతీయం జరిగింది. ఈ విధంగా బస్ రూట్లను జాతీయం చేసిన రాష్ట్రాల్లో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రెండోస్థానంలో నిలిచింది. 100 శాతం బస్ రూట్లను జాతీయం చేసి దేశంలోనే గుజరాత్ మొదటి స్థానంలో ఉంది. అయితే 1987 నుండి ఇప్పటివరకూ ఏ ప్రభుత్వమూ మిగిలిన రూట్లను జాతీయం చేయ సంకల్పించలేదు. 1987లో బస్‌రూట్ల జాతీయం వల్ల ప్రైవేటు బస్సులు పూర్తిగా రద్దుకావడంతో ఆర్‌టిసి క్రమేణా ఆదాయాన్ని పెంచుకొని నష్టాలను



తగ్గించుకుంటూ వచ్చాయి. ఈ విధంగా 1994-95 సంవత్సరం వచ్చేటప్పటికి నష్టాల నుండి గట్టెక్కిన ఆర్‌టిసి, అప్పటివరకూ చేసిన మొత్తం అప్పులను తీర్చివేయడమే కాకుండా లాభాలను సంపాదించింది.

కష్టాలు ఇలా..

ప్రభుత్వాల నిర్వాకం కారణంగా 1996-97 ఆర్థిక సంవత్సరం నుండి ఆర్‌టిసికి కష్టకాలం ప్రారంభమైంది. ప్రపంచ బ్యాంకుతో చేసుకున్న ఒప్పందాల ఫలితంగా అది విధించిన షరతులు ఆర్‌టిసికి పెనుసవాళ్లుగా

పన్నుల భారం

సంవత్సరం	భారం మొత్తం (కోట్లలో)
1994-95	126
1999-2000	335
2002-03	318
2004-05	349
2005-06	361

తయారయ్యాయి. రాష్ట్రప్రభుత్వం ఈ షరతులకు తలొగ్గి ఆర్‌టిసిలో నెమ్మదిగా సంస్కరణలు అమలు చేయడం ప్రారంభించింది. ప్రపంచ బ్యాంకు ఒప్పందాల్లో ప్రధాన అంశం ఆర్‌టిసిని నష్టాల్లోకి నెట్టడం ద్వారా సంస్థను బలహీనపర్చడం. ఇందుకు అవసరమైన చర్యల గూర్చి అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆర్‌టిసిలో మూడు ప్రధాన అంశాలను అమలు చేయాలని నిర్ణయించారు. బస్సుల నిమిత్తం ఆర్‌టిసి చెల్లిస్తున్న పన్నుల విధానాన్ని మార్పు చేయడం, రాయితీల భారాన్ని పెంచడం, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచకపోవడం వంటి నిర్ణయాలను అమలు చేసేందుకు 1995 అగస్టులో పన్నుల విధానాన్ని మార్పు చేస్తూ చట్టాన్ని తీసుకువచ్చారు. దీని ప్రభావం 1996-97 ఆర్థిక సంపత్సరం నుండి ఆర్‌టిసిపై కనిపించడం ప్రారంభమైంది. అప్పటి వరకూ ఒక్క బస్సుకు ఏడాదికి సగటున 80 వేల రూపాయలు చెల్లించాల్సిన పన్ను ఈ మార్పుల వల్ల రెండు లక్షల రూపాయలకు చేరుకోవడంతో పన్ను మొత్తాన్ని చెల్లించడం ఆర్‌టిసికి పెను భారంగా మారింది. అలాగే వివిధ తరగతుల ప్రయాణీకులకు ఇస్తున్న రాయితీల భారాన్ని పెంచడంతో ఏడాదికి 75 కోట్లు

బస్సుల సంఖ్య, ఆక్యుపెన్సీ రేటు

సంవత్సరం	బస్సుల సంఖ్య	ఒఆర్
1996-97	16,488	70
1997-98	17,233	69
1998-99	18,122	68
1999-2000	18,562	67
2000-2001	18,946	61
2001-02	19,249	61
2002-03	19,157	63
2003-04	19,012	60
2004-05	19,609	63



ఉన్న భారం 2001కి 300 కోట్లకు పెరిగింది. ఓట్ల కోసం ఎన్నికల సమయాల్లో రాయితీలు ప్రకటించిన ప్రభుత్వాలు వాటిని ఆర్‌టిసికి చెల్లించకుండా మిన్నకుండి పోయాయి. వీటితోబాటు ప్రయాణీకులకు సరిపడా కొత్త బస్సులను ప్రవేశపెట్టకుండా నిర్లక్ష్యం వహించాయి. ప్రయాణీకుల అవసరాలు సగటున ప్రతీ ఏడాదికి 12 శాతం చొప్పున పెరుగుతున్న పరిస్థితుల్లో దీనికి అనుగుణంగా కొత్తగా ఏడాదికి వెయ్యి నుండి 1,500 బస్సులను ప్రవేశపెట్టాల్సి ఉంది. దీన్ని ఖాతరు చేయని ప్రభుత్వం మొక్కుబడిగా మాత్రమే కొత్తబస్సులను ప్రవేశపెట్టి చేతులుదులుపుకుంది. దీంతో ప్రైవేటు ఆపరేటర్లు రంగప్రవేశం చేసి ప్రైవేటు బస్సులను తిప్పడం మొదలు పెట్టారు. వాటిని క్రమేపీ పెంచడంతో రాష్ట్రవ్యాప్తంగా అక్రమ రవాణా పెరిగింది. ఈ నేపథ్యంలో ఆర్‌టిసికి తిరిగి నష్టాలు ప్రారంభమయ్యాయి. ఈవిధంగా ఏడాదికి దాదాపు 300 కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది. 2001 నాటికి అది 500 కోట్ల రూపాయలకు పెరిగింది. కేవలం ఈ మూడు కారణాల వల్లే ఆర్‌టిసి అప్పులు, నష్టాల్లోకి నెట్టబడింది. ఆర్‌టిసిలోని వివిధ విభాగాల్లో ప్రైవేటీకరణ దిశగా ప్రభుత్వాలు అడుగులు వేయించాయి.

బస్సుల్లో ఆయిల్ నింపడం, బస్సుల రిపేర్లు, శుభ్రం చేయడంతోపాటు అనేక బస్‌స్టేషన్లలో సెక్యూరిటీ సిబ్బంది, బస్‌పాస్ కౌంటర్లు, ఎంక్వయిరీ తదితర వాటిని క్రమంగా ప్రైవేటు పరం చేశాయి. కండక్టర్లకు బదులు వారి స్థానంలో టిమ్స్ మిషన్లు (టిక్కెట్ యంత్రాలు) ప్రవేశపెట్టారు. సింగిల్ షిఫ్ట్ డ్యూటీ పేరుతో కార్మికుల పనిగంటలు పెంచడం, వివిధ విభాగాల్లో అనేక పనులకు అవుట్ సోర్సింగ్ పద్ధతి అమలు చేసి కాంట్రాక్టుకు ఇవ్వడం చేశాయి. కొత్త బస్సుల స్థానంలో అద్దెబస్సులకు అనుమతి మంజూరు చేశాయి. కార్మికుల నియామకాలు జరుపకపోగా, ఉన్న వారిని తగ్గించేందుకు ప్రభుత్వాలు ప్రయత్నించాయి. దీంతో నాలుగేళ్ల క్రితం ఆర్‌టిసిలో 1.32 లక్షల మంది ఉండే కార్మికులు ఇప్పుడు 1.15 లక్షలకు తగ్గిపోయారు.

ఆర్‌టిసిని గట్టెక్కించిన చారిత్రాత్మక సమ్మె..

క్రమేపీ నష్టాలు పెరిగి పోవడంతో ఆర్‌టిసి మనుగడ ప్రశ్నార్థకమైన

[illegible] 2001లో కార్మికులు సమ్మె చేశారు. ఆర్‌టిసి [illegible] 24 రోజులపాటు సమ్మె జరగడం అదే తొలిసారి. దీంతో [illegible] 100 కోట్లు చెల్లించేందుకు అప్పటి [illegible] పన్నులను మరింత తగ్గించాలని, రాయితీ సొమ్ము [illegible] 2005లో రెండు దఫాలుగా ఆర్‌టిసిలో సమ్మెలు జరగడంతో [illegible] ప్రభుత్వం అంగీకరించి వాటిని అమలుచేసింది. దీంతో 2005-06 [illegible] సంవత్సరం నుండి తిరిగి ఆర్‌టిసి క్రమంగా నష్టాల నుండి బయటపడడం ప్రారంభమైంది. కార్మికుల పట్టుదల కారణంగా ఒఆర్ (ఆక్యుపెన్సీ రేటు) తిరిగి పెరుగుతూ అధిక ఆదాయానికి దోహదపడ్డాయి.

ప్రస్తుత ప్రభుత్వ విధానం ఏమిటి?

ప్రస్తుత వైఎస్ ప్రభుత్వం కూడా ఆర్‌టిసిలో ప్రపంచ బ్యాంకు షరతులను అమలు చేసేందుకే కంకణం కట్టుకుంది. ఇందులో భాగంగానే కొత్త బస్సులను కొనకుండా ఆంక్షలు విధించింది. సంస్థ నియమ, నిబంధనల ప్రకారం ఒక్కొక్క బస్సు 12 లక్షల కిలోమీటర్లు తిరిగితే దాన్ని రద్దు చేయాలి. అయితే వాటినే కొనసాగిస్తూ కొత్త బస్సుల జోలికి మాత్రం వెళ్లలేదు. ఈ విధంగా సంస్థలో ఆరు వేల బస్సులు పరిధిని దాటి నడుస్తున్నాయి. ప్రైవేటు ఆపరేటర్లకు అనుమతినిచ్చేందుకు వైఎస్ ప్రభుత్వం 94 జిఒను విడుదల చేసింది. అలాగే హైదరాబాద్ నగరంలో 100 సెట్విన్ బస్సులకు అనుమతి ఇచ్చింది. రాష్ట్రప్రభుత్వం నియమించిన బెంగుళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) ఆర్‌టిసిపై అధ్యయనం చేసింది. దీని నివేదికలో సంక్షోభంలో ఉన్న ఆర్‌టిసిని గట్టెక్కించేందుకు ఏడాదికి 250 కోట్లు చొప్పున మూడేళ్ల పాటు రాష్ట్రప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని చేయాలని ఐఐఎం సూచించింది. కాని దీన్ని అమలుచేసేందుకు రాష్ట్రప్రభుత్వం నిరాకరించింది.

ఆర్‌టిసి ప్రైవేటీకరణ వాదన సరైనదేనా..

'ప్రభుత్వం ఆర్‌టిసికి ఫెసిలిటేటర్‌గా ఉండాలే తప్ప, తాను నిర్వహించేదిగా ఉండకూడదు' ఇది ప్రపంచ బ్యాంకు పాలసీ. బ్యాంకు షరతుల ప్రకారం ఆర్‌టిసిని ప్రైవేటీకరించేందుకే ప్రభుత్వాలు చాపకింద నీరులా ప్రయత్నిస్తున్నాయి. ఇప్పటికే పలు విభాగాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పగా, మిగిలిన కార్యక్రమాన్ని పూర్తి చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఆర్‌టిసిలో సంస్కరణలు ఎలా అమలు చేయాలనేదానిపై ఇంప్లిమెంటేషన్ సెక్రటేరియట్ 2002లో ఒక నివేదికను ఇచ్చింది. దీని ప్రకారం ప్రభుత్వ ప్రణాళికను యథాతథంగా అమలు చేస్తే ఆర్‌టిసి నిర్వహణ అంతా ప్రైవేటు కంపెనీల చేతుల్లోకి వెళ్లడం ఖాయమనేది అధికారవర్గాల వాదన. అలాగే ఆర్‌టిసిని ఏడు భాగాలుగా విభజించాలి. నాలుగు కంపెనీలు బస్సుల నిర్వహణను చూడడం, ఒక కంపెనీ మౌలికసదుపాయాలు కల్పించడం, ఇంకొక కంపెనీ శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం, మరొక కంపెనీ ఆర్‌టిసికి ఉన్న వర్క్‌షాపులు, బస్సు బాడీ బిల్డింగ్ యూనిట్, టైర్ షాప్స్ తదితర వాటిని చూసే ముక్కలుగా విడగొట్టాలి. రాష్ట్రంలోని 32 బస్ డిపోలను మూసి వేయాలి. సంస్థలో పనిచేస్తున్నవారిలో 64 వేల మంది కార్మికులను తగ్గించాలి. బస్సులను ప్రైవేటు వారికి అమ్మివేయాలి. 2007 డిసెంబర్ నాటికి ఆర్‌టిసిని నష్టాల బాటలోకి తెచ్చి దాన్ని ఎత్తి (లిక్విటేడ్) చేయాలి. వీటిని అమలు చేయడంలో భాగంగానే ప్రభుత్వం పలు చర్యలు ఇప్పటికే తీసుకుంది. ఈ విధంగా ఇప్పటికే కృష్ణాజిల్లా ఉయ్యూరు, గన్నవరం, పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరు, నిడదవోలు బస్ డిపోలను మూసివేసింది. ఆందోళనలతో ఆగిన గుంటూరు జిల్లా పొన్నూరు డిపోను ఈ నెలాఖరులోగా లేదా వచ్చే నెలలో మూసివేసేందుకే ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం.

ఆర్‌టిసి లాభనష్టాలు(కోట్ల రూపాయల్లో)

సంవత్సరం	లాభం	నష్టం
1996-97	6.32	---
1997-98		49.72
1998-99		98.64
1999-2000		151.85
2000-2001		209.95
2001-02		272.07
2002-03		181.67
2003-04		42.2

ప్రమాదాలు...

ప్రమాదాల రేటులో దేశంలోనే ఏపిఎస్ ఆర్‌టిసి అతి తక్కువగా ఉంది. ఒకప్పుడు లక్ష కిలోమీటర్లకు 0.14 శాతం నమోదైన ప్రమాదాల రేటు క్రమంగా తగ్గుముఖం పట్టి ఇప్పుడది 0.10 శాతానికి చేరుకుంది. ఇది కేవలం డ్రైవర్ల నైపుణ్యత వల్లేననే వాస్తవాన్ని అధికారవర్గాలు సైతం అంగీకరిస్తున్నాయి. ఆర్‌టిసి చరిత్రలో ప్రధాన సంఘటనలను గమనంలోకి తీసుకుంటే మహబూబ్‌నగర్ బీచ్‌పల్లి వద్ద కృష్ణా నదిలో బస్సు పడి 35 మంది, టాంక్‌బండ్‌పై నుండి బస్సు పడడంతో 22 మంది, కరీంనగర్‌లో బావిలో బస్సు పడిన సంఘటనలో 15 మంది మృతి చెందడం వంటి ఘోర ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. అయితే మొదటి రెండు సంఘటనలపై విచారణ జరిగినా అవి ఎందుకు జరిగాయనే విషయం ఇప్పటికీ మిస్టరీగానే మిగిలిపోయింది. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు గతం కంటే మెరుగుపడ్డాయి.

డా॥ఎన్ ఉపేంద్ర కుమార్,
కన్సల్టెంట్ యూరాలజిస్ట్ అండ్ ఆండ్రాలజిస్ట్,
డాక్టర్ రామయ్యాస్ ప్రమీల హాస్పిటల్స్,
యూరాలజీ, నెఫ్రాలజీ సెంటర్,
బషీర్‌బాగ్, హైదరాబాద్.
9848707015.

అతి మూత్రవ్యాధికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు

అతిమూత్ర వ్యాధి గురించి గతవారం కొంత చెప్పుకున్నాం. ఇంకొన్ని విషయాలు ఇవాళ తెలుసుకుందాం. ఈ సమస్య వున్నవారు మొదట డాక్టర్‌ను సంప్రదించి చికిత్సావిధానం తీరుతెన్నులను రూపొందించుకోవాలి. రోగి శరీర తత్వాన్నిబట్టి, సమస్య కారణాలనుబట్టి చికిత్స విధానాలు వేర్వేరుగా ఉంటాయి.

పొత్తికడుపు భాగంలోని కండరాల పటుత్వం పెంచేందుకు దిగువ పేర్కొన్న విధానాలు ఉపకరిస్తాయి.

బ్లాడర్ రీ ట్రైనింగ్

ఒక నియమిత సమయానికి మూత్ర విసర్జనకు వెళ్ళడనమనేది ఇందులో ప్రధానాంశం. మూత్రం వచ్చినట్లు అన్పించినా, అన్పించకపోయినా, వచ్చినా, రాకున్నా ఆ సమయానికి మూత్రవిసర్జనకు వెళ్ళాల్సిందే. మొదట్లో ఒక గంట విరామం ఏర్పరచుకోవచ్చు. తదనంతరం అరగంట చొప్పున విరామాన్ని పెంచుతూ, లీకేజీ లేకుండా మూడు, నాలుగు గంటలకోసారి మూత్ర విసర్జనకు వెళ్ళగలిగేలా అలవాటు చేసుకోవాలి.

కెగెల్ వ్యాయామాలు

పొత్తికడుపు ప్రాంతంలోని మూత్రవిసర్జనకు తోడ్పడే కండరాలను పది సెకన్లపాటు పట్టిఉంచి, అనంతరం పది సెకన్లపాటు వాటిని రిలాక్స్ పొజిషన్‌లో ఉంచాలి. ఈ వ్యాయామాలను రోజుకు మూడుసార్లు చేయాలి. ఎక్కడైనా, ఏ సమయం లోనైనా ఈ వ్యాయామాలను చేయవచ్చు. ఈ కండరాలు ఏవి, ఎక్కడుంటాయి అనే సందేహం రావచ్చు. మూత్రవిసర్జనను మధ్యలో ఒక్కసారిగా నిలిపివేయండి. అలా నిలిపివేసేందుకు తోడ్పడేవి ఈ కండరాలే. ఈ వ్యాయామాలు చేసేటప్పుడు పొత్తికడుపు, తొడ, పిరుదుల కండరాలను పట్టి ఉండవద్దు. ఈ వ్యాయామాలను మరీ ఎక్కువగా కూడా చేయకూడదు. డాక్టర్ సలహా మేరకు, కచ్చితంగా ఆ విధంగానే చేయాలి. లేనిపక్షంలో పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారే అవకాశం ఉంది. వ్యాయామాలు చేసేముందు ఒకసారి డాక్టర్‌ను కలవడం తప్పనిసరి.

లీకేజ్ సమస్య పరిష్కారానికి గాను అబ్జార్బెంట్ ప్యాడ్స్ లేదా లోదుస్తులు వాడవచ్చు. ఇతరులెవరూ గుర్తించని రీతిలో, రకరకాల డిజైన్లలో ఇవి మార్కెట్‌లో లభిస్తున్నాయి.

ఇతర ముఖ్యాంశాలు

– మలబద్ధకాన్ని నివారించుకోవాలి. అందుగ్గానూ ఆహారంలో పీచుపదార్థం (ఫైబర్) ఎక్కువగా తీసుకోవాలి.

– దగ్గు, మూత్రాశయ మంటను తగ్గించుకునేందుకు గాను పొగతాగడం మానేయాలి. పొగతాగడంవల్ల కూడా మూత్రాశయ క్యాన్సర్ వచ్చే అవకాశాలు అధికం.

– మత్తుపదార్థాలు, కాఫీ వంటివి మూత్రాశయాన్ని ఓవర్‌స్టిమ్యులేట్ చేస్తాయి. అందువల్ల వాటిని మానేయాలి.

– మీకు అవసరమన్పించిన పక్షంలో బరువు తగ్గండి.

–మసాలా వంటలు, కొన్ని రకాల పానీయాలు, పుల్లటి పండ్లు, పండ్ల రసాల్లాంటివి మూత్రాశయాన్ని మంటకు గురిచేస్తాయి.

– మధుమేహం ఉంటే, దాన్ని నియంత్రణలో ఉంచుకోవాలి.

ఇంట్లో తీసుకోదగ్గ చర్యలేవీ కూడా ఆశించిన ఫలితాలను ఇవ్వకుంటే, లేదా వ్యాధి లక్షణాలు మరింతగా విషమిస్తుంటే, మందుల వాడకం లేదా సర్జరీ లాంటివి అవసరం కావచ్చు.

చికిత్సలో భాగంగా వినియోగించే మందుల్లో, మూత్రాశయానికి రిలాక్స్‌నిచ్చేవి, మూత్రాశయ కండరాల పటుత్వాన్ని పెంచేవి కూడా ఉంటాయి.

మూత్రాశయ ముఖద్వారం లేదా మూత్ర నాళంలో అడ్డంకులను నేటిసైనా తొలగించేందుకు సర్జరీ తప్పక పోవచ్చు. మహిళల్లో కొన్ని సందర్భాల్లో యుటరైన్ లేదా పెల్విక్ సస్పెన్షన్ ఆపరేషన్లు అవసరం కావచ్చు. పురుషుల్లో ప్రొస్టాటెక్టమీ (ప్రొస్టేట్ గ్రంథి తొలగింపు) అవసరం కావచ్చు. కొన్ని సందర్భాల్లో కృత్రిమ ఉపకరణాలద్వారా కూడా ఈ సమస్యను పరిష్కరించవచ్చు. మూత్రనాళానికి సమీపంలో వీటిని అమర్చడంద్వారా మూత్రాన్ని కాసేపు ఆపి ఉంచుకోగల్గడం సాధ్యమవుతుంది.

ఓవర్ ఫ్లో సమస్య ఉన్నా లేదా మూత్రాశయం పూర్తిగా ఖాళీ అయినట్లు అన్పించకున్నా, అందుకు కేథటర్‌ను వాడవచ్చు. దాని వాడకంవల్ల ఇన్‌ఫెక్షన్ సోకే ప్రమాదం ఉంది. డాక్టర్ సలహా మేరకే దాన్ని వాడాలి.

(వచ్చేవారం చికిత్సావిధానం)

కథ

వైరుధ్యం

తవ్వా ఓబుల్ రెడ్డి

ఊరంతా తిరిగినా కేశవయ్యకు జడిగంబిళ్ల దొరకలేదు. కసాల అయినందున ఎవరి కొరముట్లను వాళ్లు జోపానంగా వాడుకుంటున్నారు. జడిగం లేకపోతే శెనక్కాయ విత్తనం నిలిచిపోతుంది. ఇత్తనపు జడిగం కోసం కడపకొచ్చాడు కేశవయ్య. తాను ఇదివరకు కొరముట్లు కొనుగోలు చేసిన అంగడిలో జడిగం దొరకలేదు. అంగడి యజమాని జడిగం తన అంగట్లో లేదన్నాడు. అదెక్కడ దొరుకుతుందో తెలియక అన్ని అంగళ్లకూ కాళ్లీడ్చుకుంటూ తిరుగున్నాడు కేశవయ్య. చిన్నతనం నుండి ఇంట్లోని జడిగాన్ని తాను ఎంతో జాగ్రత్తగా కాపాడుకుంటూ వచ్చిన విషయం గుర్తు చేసుకున్నాడు. ఎర్రచందనం కొయ్య తెచ్చి, ఆచారితో పూజలు చేయించి, తయారు చేయించుకున్న జడిగం అది. జడిగం గుంతలో పిడికిలి నిండా విత్తనాలను విడిస్తే, గొట్టాల గుండా గొర్రు కర్రుల్లోకి జలజలా జారుతూ భూమిచాళ్లలో సమంగా పడేవి.



అట్లాంటి జడిగం ఇప్పుడు ఎట్ల మాయమైందో కేశవయ్యకు అంతుపట్టడం లేదు. చేతికందివచ్చారనేగానీ, ఇద్దరు కొడుకులకూ ఈ వ్యాసంగంపై ఏమాత్రం శ్రద్ధ లేదనీ, వాళ్ల అశ్రద్ధ కారణంగానే జడిగంకోసం తానిప్పుడు ఇంతదూరం రావాల్సి వచ్చిందనీ కేశవయ్య బాధ. ఇంట్లో ఉన్నప్పుడు మనవరాళ్లను కనిపెట్టుకుని ఉండడం, తన కొడుకులు ఏవైనా సామాన్లు తెమ్మంటే ఇలా టౌనుకు రావడం కేశవయ్య పని. ఈమధ్యకాలంలో టౌను పక్కకే రాలేదు.

టౌను చాలా మారిపోవడాన్ని ఆసక్తిగా గమనిస్తూ నడుస్తున్నాడు. రోడ్లను బాగా వెడల్పు చేశారు. అందుకే కాబోలు రోడ్లు కొత్త శోభను సంతరించుకున్నాయి. అంగళ్లన్నీ రద్దీగా ఉన్నాయి. అంగళ్లు కళకళ లాడుతున్నాయి. పట్టణజనం హడావుడిగా ఏవేవో కొంటున్నారు. ఒక అంగడి బయట నులక తాడు కట్టలు పేర్చి ఉండటం అతనికి కనపడింది.

“మంచానికి నులక తీసుకుంటే బాగుంటుందే!” అనుకున్నాడు కేశవయ్య. రెండేళ్లుగా కుక్కి మంచంలోనే పడుకుంటున్న విషయం గుర్తుకొచ్చింది. జడిగం తెమ్మని కొడుకు నూట యాభై రూపాయలు మాత్రమే చేతిలో పెట్టాడు. “జడిగానికి పోనూ మిగిలిన డబ్బుతో నులక రాదు, మరెప్పుడైనా కొనుక్కోవచ్చులే!” అనుకున్నాడు కేశవయ్య.

ఊళ్లో ఆచారి కుటుంబం ఉన్నంత వరకూ కొరముట్ల కొరత ఉండేదికాదు. గొర్రు, గుంటకు, కాడిమాను, మేడితోకలాంటివి మొదలుకొని, నాటు బండ్లనూ, టైరుబండ్లనూ అన్నింటినీ ఆయనే తయారు చేసిచ్చేవాడు. ఆచారి పోయిన తర్వాత అతని కొడుకులు కువైట్‌కు వెళ్లిపోయారు. బతకడానికి అనువుగాని పరిస్థితులు గ్రామంలో చోటుచేసుకోవడమే వారి వలసకు కారణం. అప్పటినుండీ మడక దొంపు చెక్కించుకోవాలంటే తప్పనిసరిగా టౌనుకు రావాల్సిన పరిస్థితి. ఆలోచిస్తూ రోడ్డు మీద నడుస్తున్నాడు కేశవయ్య. వెనుక నుంచి చెవులు చిల్లులు పడేలా హారన్ శబ్దం. ఆ శబ్దానికి ఉలిక్కిపడి పక్కకు అంగ వేశాడు కేశవయ్య.

“ఒరేయ్.. కేశవా...! రారా...!!” కారు డోరు తీసి కేశవయ్యను లోపలికి ఆహ్వానించాడు, కారు నడుపుతున్న శ్రీరాములు. ఆ పిలుపు విని కారులోకి తొంగి చూశాడు కేశవయ్య. మొహమాటపడుతూ కారులో కూర్చున్నాడు.

“ఎన్నాళ్లైందిరా నిన్ను చూసి..! కార్లకిందో, లారీలకిందో పడటానికి వచ్చినట్లుగా అదేంటిరా దిక్కులు చూస్తూ బజారులో నడుస్తున్నావ్...!” పరాచికాలాడాడు శ్రీరాములు. కేశవయ్య నవ్వి మౌనం వహించాడు.

కేశవయ్య, శ్రీరాములూ బాల్యస్నేహితులు. పల్లెలో కేశవయ్య ఇంటి పక్కనే శ్రీరాములు ఇల్లు. రెండు కుటుంబాలకూ దూరపుబంధుత్వం ఉంది. కేశవయ్య భూస్వామ్య కుటుంబంలో పుట్టాడు. శ్రీరాములు వాళ్లది సామాన్య రైతు కుటుంబం. నలభై ఏళ్లకిందట వచ్చిన కరువు కారణంగా శ్రీరాములు కుటుంబం టౌనుకు తరలి వెళ్లింది. రెండు మూడేళ్లకోసారి స్వగ్రామానికొస్తాడు శ్రీరాములు. అప్పుడు ఇద్దరు మిత్రులూ కలుసుకుంటారు. లేదా కేశవయ్య టౌనుకెళ్లిన సందర్భంలో ఇద్దరూ తారసపడతారు. అప్పుడు తమ ఊరి విషయాలు మాట్లాడుకుంటారు. ఇటీవలి కాలంలో ఐదారేళ్లుగా ఇద్దరూ కలుసుకోలేదు.

పెద్దబాలశిక్ష, నారాయణశతకం, వేమనపద్యాలు నేర్చుకుంటే చాలని కేశవయ్యను సేద్యం బాట పట్టించాడు, వాళ్లనాన్న. కేశవయ్య ఏకైక కుమారుడు కావడమే ఇందుకు కారణం. పేరుకు భూస్వామ్య కుటుంబమే అయినా, వర్షాధార భూములే ఆస్తి. కరువు కారణంగా అనేక సంవత్సరాలుగా పంటలు లేకపోవడంవల్ల కేశవయ్య కుటుంబం అప్పుల పాలయ్యింది. కేశవయ్య చేతిలోకి ఇంటి పెత్తనమొచ్చాక చాలావరకు భూముల్ని అమ్మేయక తప్పలేదు. తన పిల్లల చేతికి కుటుంబ పెత్తనం కట్టబెట్టేనాటికి మిగిలింది ఐదెకరాల భూమే..!



"రేపు రేగడి చేన్లో విత్తనం పదాలిరా..! జడిగం కోసం వచ్చి... దొరక్క.. బజారులో తిరుగుతాండ...!" తన సమస్య శ్రీరాములుకు చెప్పాడు కేశవయ్య.

"ఆ జడిగం కథ మళ్లా చూద్దాం! ముందు తిండి తిందాం పదరా...?" కేశవయ్యను కారులో ఎక్కించుకున్నాడు శ్రీరాములు. కారు కొంత దూరంలోని ఓ హోటల్ ముందాగింది. ఇద్దరూ లోనికెళ్లారు. ఓ టేబుల్ ముందు కూర్చున్నారు.

"రేయ్... కేశవా, ఈ హోటల్‌కు నిన్నెందుకు తీసుకువచ్చానో తెలుసా?" అడిగాడు శ్రీరాములు.

తెలియదన్నట్లుగా ముఖం పెట్టాడు కేశవయ్య.

"ఇక్కడ రాగి సంగటి దొరుకుతుంది. చాలా బాగుంటుంది" చెప్పాడు శ్రీరాములు.

కేశవయ్య ఆశ్చర్యంగా చూశాడు.

"పదేళ్లకిందటిదాకా పల్లెలో రోజూ రాగిసంగటి తింటాండిరి. కూలోల్లకోసం సంగటి గెలికుతాంటిమి. రోజురోజుకూ సంగటినే మరిచిపోతాండరు. టౌన్లల్లో మాత్తరం సంగటికోసం ఓటల్లే పెడతాండారు."

'సంగటి తిని చాలా రోజులైంది' అని కేశవయ్య మనసులో అనుకుంటూ... "సరే... సంగటే తిందాం...!" అన్నాడు.

భార్యాపిల్లల క్షేమసమాచారాల గురించీ, ఉద్యోగపరిస్థితి గురించీ శ్రీరాముల్ని అడిగాడు కేశవయ్య.

"ఇంకా మూడేళ్ల సర్వీసుందిరా... ప్రస్తుతం తిరుపతిలో పని చేస్తున్నా. టీచర్‌గా ఉద్యోగంలో చేరిన వాణ్ణి... ప్రొఫెసరుగా రిటైర్ అవబోతున్నా. రిటైర్మెంట్ తర్వాత ఇక్కడే ఇల్లు కట్టుకుంటాను. స్థలం చూసేందుకే ఈ ఊరొచ్చాను. కొడుకులు ఇద్దరూ డాక్టర్లు. అమెరికాలో ఉన్నారు. పెళ్లిళ్లు చేసుకుని అక్కడే సెటిలయ్యారు. బాగానే సంపాదిస్తున్నార్లే...! నేనూ నాభార్యా కడపలోనే. భవిష్యత్తులో నా పిల్లలకు ఉపయోగపడేలా బంగళా కట్టాలని ప్లాన్ చేస్తున్నాను. నాకు పెన్షన్, అలవెన్సులే నెలకు పదిహేను వేలదాకా వస్తాయి" సంగటి ముద్దలు మింగుతూ, తన పరిస్థితిని చెప్పుకుంటూ పోతున్నాడు శ్రీరాములు.





కాలక్షేపం కోసం క్లబ్బులు, ఆరోగ్యం కోసం యోగా క్లాసులూ, మనోల్లాసం కోసం హాలిడేస్పాట్‌లూ... తన జీవితం గురించి లీలామాత్రంగానే ఆలోచిస్తూ శ్రీరాములు జీవితంతో తన జీవితాన్ని పోల్చుకుంటున్నాడు కేశవయ్య.

"శ్రీరాములుది వడ్డించిన విస్తరి లాంటి జీవితం... కానీ తనకు మిగిలిందేమిటి? కొడుకులు చెప్పిన పనిచేయడం, కోడళ్ల దయాదాక్షిణ్యాలపై పూట గడపడం" ఆలోచనలో పడ్డాడు కేశవయ్య.

సంగటి తినడం కాగానే శ్రీరాములే చొరవగా బిల్లు చెల్లించాడు. కింగ్‌సైజు సిగరెట్టును కేశవయ్యకు అందించబోయాడు శ్రీరాములు. సిగరెట్ వద్దని వారిస్తూనే తన చొక్కాజేబులోంచి బీడీకట్ట బయటకి తీశాడు కేశవయ్య. బీడీలు కొనుక్కునేందుకు... చిల్లరడబ్బులకోసం కొడుకుల దగ్గర చేయిగ్గాల్సిన తన పరిస్థితి మదిలో మెదిలింది కేశవయ్యకు.

ఇద్దరూ మళ్లీ కారెక్కారు.

పొద్దున అడిగిన అంగడి వద్దే కారాపాడు శ్రీరాములు. శ్రీరాములును అంగడి యజమాని సాదరంగా ఆహ్వానించడాన్ని కేశవయ్య గమనించాడు. జడిగం కోసం అంగడివాణ్ణి అడిగాడు. కారు దిగి కేశవయ్య కూడా అంగడి వద్దకు చేరుకున్నాడు.

"మీరు కూర్చోండి.. సార్.. పిల్లవాణ్ణి పంపించాను. రెండు నిమిషాల్లో తీసుకొస్తాడు" అంటూ శ్రీరాములు పట్ల మర్యాదను చాటుకున్నాడు అంగడి యజమాని. ఐదు నిమిషాల్లో జడిగం తోటి ప్రత్యక్షమయ్యాడు అంగడిలో పనిచేసే పిల్లవాడు.

శ్రీరాములు డబ్బులివ్వబోతుండగా వద్దంటూ కేశవయ్యే జడిగం ఖరీదు చెల్లించాడు. ఉదయం జడిగం దొరికే చోటు చెప్పడానికే విసుక్కున్న అంగడి యజమాని కేశవయ్య వైపు ఏమీ తెలియనట్లుగానే చూశాడు. తనకూ శ్రీరాములుకూ మధ్య జీవితాల్లో వైరుధ్యాన్ని అంగడివాడి ముఖంలోనూ, అతని చూపుల్లోనూ చదువుకున్నాడు కేశవయ్య. కేశవయ్యను కారులో తీసుకొచ్చి పాతబస్టాండులో దింపి, టాటా చెబుతూ వెళ్లిపోయాడు శ్రీరాములు.

జడిగం తాలూకు పరిస్థితులను శ్రీరాములు జీవితంతో బేరీజు వేసుకుంటూ ఆలోచనల్లో పడ్డాడు కేశవయ్య.



అవీ... ఇవీ


హీరోయిన్ గుడి దగ్గర డాన్స్ నేర్చుకుంటుంటే... హీరో
సన్నివేశాలు వాయిస్తూ ప్రేమించుకుంటారు
ఇందులో పూజారి విలన్ కాబట్టి అంతా తమిళ్ నేటివిటీలో కథ ఉంటుంది!!
VP రావ్ నిర్మాత
- బాలరాం


మా 'తమిళ్' సినిమా తమిళనాడులో కన్నా... ఆంధ్రలోనే బాగా ఆడి, శతదినోత్సవం చేసుకుంది కాబట్టి మాకూ అవార్డ్స్ ఇవ్వాల్సిందే!!
అవార్డుల కమిటీ
బాలరాం


నువ్వు పక్కా తెలుగు కథలు వినిపిస్తే కష్టమయ్యా అవి తెలుగులో ఆడవు... వేషం, కట్టుబొట్లు, బోర్డులూ అన్నీ తమిళ్ నేటివిటీలో ఉండి, క్యారెక్టర్లు తెలుగువాళ్లైతేనే హిట్టు!!
బాలరాం


నేడే చూడండి!!
పాపం ఎవరో చిన్న నిర్మాత... డబ్బింగ్ సినిమాలవల్ల థియేటర్స్ దొరక్క... అలా టెంట్ వేసి ప్రదర్శిస్తున్నట్లే!!
బాలరాం


అందుకే నిన్ను తమిళ్ డబ్బింగ్ సినిమాలు చూసి చావమనేది... అల్లుడుగారు అరిటాకుని ఎడం వేపు మడిచాడు... అంటే ఏదో కోపం పెట్టుకున్నాడని అర్థం!!
బాలరాం

తెలుగులో తమిళ చిత్రాలకు ఆదరణ ఉన్న మాట నిజమే కానీ... నువ్వు మరీ యం.జీ.ఆర్. చిత్రాలు డబ్ చేస్తే ఎలా చెప్పు!!
బాలరాం


తమిళ్ రీమేక్ కదా... సినిమా నిండా పిండాలు పెట్టడం, తద్దినాలు చెయ్యడమూను... కాకుల్తోనే షాట్ తీద్దామని చూస్తున్నాడు!!
బాలరాం

చల్తే... చల్తే

డా॥ జెపివైద్య

అలనాటి హాస్యాల చిరుజల్లు 'జానీవాకర్...!'



అలనాటి 'బొంబాయి'వీధులు...

తన 'ధున్'లో, రద్దీలో, విసురుగా, వడివడిగా కదిలిపోతున్న జనసందోహం. ఎవ్వరికీ పక్కవాడి గురించి చింతలేదు. పట్టింపులేదు. 'అయ్యోపాపం' అన్న ఫీలింగ్ అంతకన్నా లేదు. మజాకా ఏమన్నానా? అది 'బొంబాయి'...! మరయంత్రాల్లా కదిలే ప్రజల నగరి...! గడియారం సెకన్లముల్లుతో 'దోస్తానా' చేసే కదలికల ప్రపంచం...! మానవ సంబంధాల కన్నా 'సెన్సెక్స్' కదలికలపై మక్కువ చూపే మనుషుల మాయాలోకం...!

ఓ వీధిలో కీచుమని అరుస్తున్న గొంతు... "లేలో!" టమాటా... బైంగన్... భేండీ... తాజా సబ్జీ లేలో..!". "టికెట్ ప్లీజ్...! టికెట్‌ప్లీజ్..." అంటూ ప్రయాణీకులను వారి గమ్యాలకు పంపే 'బస్ కండెక్టర్' టకటకల గోల...

ఆ గొంతు తాలూకు 'మనిషి' తర్వాతి రోజుల్లో... జనాల తలమీద తబలావాయిస్తూ... దొరికిన వాడి జుట్టుకు చిక్కగా 'తైలం' అంటించి, 'చంపీ... తేల్ మాలీష్' అని అరుస్తూ...

"సర్ జో తేరా చక్‌రాయే... యా దిల్ డూబా జాయే...

ఆజా ప్యారే... సాథ్ హమారే... కా భేఘంబ్‌రాయే" అంటూ ఆనందించే 'కొంటె గడుగ్గాయి'... నిజజీవితంలో ఏ అలవాటూ లేకున్నా... తాగి తడబడే అడుగులతో రఫీ గొంతును మెలికలు పెడ్తూ... అనునాసికంగా మెలికలు వేయించిన ఉత్తుత్తి 'తాగుబోతు'...'మాలిక్' చెప్పిన పని గాలికి వదిలేసి హాయిగా చెట్టుమీద తలకిందులుగా వేలాడుతూ...

"జంగల్‌మే మోర్ నాచా కిసీనే నా దేఖా"అని హాయిగా పాడుతున్న 'మధుమతి'లోని 'బేఫికర్ నౌకర్ సాబ్' ఇవ్వన్నీ 'బద్రొద్దిన్ జమాలొద్దిన్ కాజీ'గారిపనులు అంటే "కావొచ్చులెండి... సోవాట్?" అనే ఈ తరం వాళ్లకేమోగానీ, ఆ తరం వాళ్లకు 'అతడు' – 'జానీవాకర్'గా చిరపరిచితుడు. 'చికిలి కళ్లు... బుగ్గపై సుతారంగా పడే సొట్టలు... వెనక్కి దువ్విన అల్లరి జుట్టు... గల్లకోటు... కాలర్... పొగరుగా బయటికొచ్చే చొక్కా... భుజాలపై ఎవరో బరువేసినట్టు, భుజాలను చిత్రంగా దగ్గరికి ముడుచుకొని, తలముందుకు సాచి, అనునాసికంగా 'భాయ్‌సాబ్' అంటూ కొంటెగా ప్రశ్నించే గొంతు...అండ్ దట్ మిక్చర్ వాజ్ జానీ వాకర్...

అలనాడు 'డిగ్నిఫైడ్' హాస్యంతో ఉర్రూతలూగించిన సాటిలేని మేటి హిందీ హాస్యనటుడు... జానీవాకర్... సినిమాలో ఉన్నాడంటే చాలు... రఫీధూమ్ ధడాకా మెలికల గొంతు గీతం ఉన్నట్లే లెక్క.

చీర కొంగు, పంజాబీడ్రెస్‌చున్నీ కన్పిస్తే చాలు... ఝట్కా తిన్నట్టు... ఆ దిశలో అడుగులు తిరిగిపోయిన 'జానీవాకర్'హాస్యం సినీపరదాలపై ఆరోగ్యవంతంగానూ, సున్నితంగానూ, కలకాలం జ్ఞాపకం ఉండిపోయేలా సాగిపోయింది.

తండ్రి 'మిల్లు'లో సీదాసాదా కార్మికుడు. జానెడు పొట్టకోసం 'చాంతాడు' కన్నా ఎక్కువ తిప్పలుపడ్డాడు జానీవాకర్. 50వ దశకంలో హిందీ సినిమాలో 'రాక్ అండ్ రోల్' పాశ్చిమాత్య భంగిమలు బుడిబుడి నడకవేస్తూ వచ్చాయి. 'బిల్‌హాలీ' – 'ఎల్విన్' 'విదేశీ ధున్'ల పోకడలకు ఊగే, తూగే రోజుల్లో వెండితెరపై బంగారు కామెడీ పంటల్ని మనసారా పండించాడు 'జానీ వాకర్'.

శరీరంలో ఎముకలున్నాయా? అనిపించేంత మెలికలు తిరిగే శరీరం... పైగా భుజాలు ఎత్తుకున్నట్లో... మోకాళ్లు ముడుచుకున్నట్లో చేస్తూ... మధ్యతరగతి ప్రేక్షకులకు పసందైన మందహాసాలందించిన ఘనత ఆయనకే చెందుతుంది. ఆ రోజుల్లో హిందీ సినీవెండి తెరను వైవిధ్యంగా నవ్వులతో పండించిన హేమాహేమీలు చాలామందే ఉన్నారు.

కన్హైయ్యాలాల్, భగవాన్, ఆగా, ధుమళ్, అసిత్‌సేన్ – పైగా హాస్యచక్రవర్తి, మెహెమూద్ మియా – కేష్తో ముఖర్జీ, జగదీప్, అస్రానీ, నుండి నేటి జానీలీవర్‌దాకా నవ్వుల్ని ప్రేక్షకులకు అందించిన వాళ్లే. ఓం ప్రకాశ్ తన స్వంత స్టైలులో అలరిస్తే– మెహెమూద్ తనదంటూ ఒక 'శకాన్నే' ఏలాడు. అఖరాఖర్న ద్వంద్వార్థాల డైలాగుల వైపు మొగ్గుచూపినా మెహెమూద్ నిస్పందేహంగా 'హాస్యచక్రవర్తే'

వాళ్లందరి సరసన జానీవాకర్ తన ప్రత్యేకతను నిలుపుకున్నాడు. తాగకున్నా తాగుబోతుగా నటించిన 'జానీవాకర్' కావాలని ఏరికోరి ఓ పాపులర్ మద్యం బ్రాండ్‌ను తన సినీరంగ జీవితపు పేటెంట్‌లా 'నామ'కరణం చేసుకున్నాడు.

"నాకు నా'కోటా' ఫుల్‌బాటిల్ ఇచ్చేయ్ బాబూ! నీక్కావల్సిన పని టంచన్‌గా పూర్తవుతుంది"అంటూ ఉత్తుత్తి వాదాలు చేయక, కమల్‌హాసన్‌ను 'బాబీ 420'లో ప్రౌఢగా మల్చిన 'జానీ వాకర్' హాస్యగుళికలు దాదాపు 300 సినిమాల నిండా ఉన్నాయి.

కమల్‌హాసన్, పరేష్‌రావల్, ఓంపురీ, అమ్రీష్‌పూరీల్లాంటి హేమాహేమీల్లో జానీవాకర్ అవలీలగా ఇమిడిపోయాడు.

బాజీ (51), మిస్టర్ అండ్ మిసెస్ 55, కాగజ్ కే ఫూల్ (67), సిఐడి, చోరీచోరీ, ఆంధియా (52), టాక్సీడ్రైవర్, మున్నా (54), రైల్వే ప్లాట్‌ఫార్మ్, జోరూకా బాయీ దేవదాస్ (55), నయాదార్ (57), సితారోంసే ఆగీ (58), మధుమతి (58), పైగామ్ (59) మొగలేఆజమ్ (60) ఆగ్‌కి దరియా (66) ఆషిక్ (67), జానీవాకర్ హాస్యం పండించిన సినిమాల్లో కొన్ని.

దాదాపు తొమ్మిది సినిమాల్లో హీరోగా నటించాడు. ఛూమంతర్ (56), దునియా రంగ్‌రంగేలీ. జానీవాకర్ (57), మిస్టర్ కార్టూన్ ఎమ్‌ఏ, ఛోటా పైసా, నయాపైసా (58) మిస్టర్‌జాన్, జరాబచ్‌కే (59), రిక్షావాలా (60)

తరాలు మారిపోతున్నాయి

తెలుగులో రేలంగి, రమణారెడ్డి, పద్మనాభం, చలం, అల్లురామలింగయ్య, మాడా, బ్రహ్మానందం, కోట, బాబూమోహన్, అలీ, సునీల్‌ల 'దౌర్'సాగింది. హిందీలో ప్రతిభావంతులైన కిషోర్‌కుమార్, ఇయస్‌జోహార్ లాంటి ఎక్సెంట్రిక్ మేధావులు నేడు లేరు. ఆ జమానా ఇప్పుడు 'గుజరా హువా జమానా'లా భాసిల్లినా, 'హమేషా జవా గీత్'లా ఎప్పటికీ 'తాజా'గానే అన్పిస్తుంది. హాస్యం మరీ లాగించినట్లు, ఎబ్బెట్టుగా ద్వంద్వార్థాలతో కాస్త మోటుగానూ సాగింది. కొందరు ఆదరించి ఉండొచ్చు కూడా. కానీ "నిఖార్సైన హాస్యం కలకాలం నిలబడుతుంది" అన్నది చారిత్రాత్మక వాస్తవం. ఓల్డ్ ఈజ్ గోల్డ్ అని ఊరికే అనలేదుగా! 'ఈసాభాయి'గా ఆనంద్'లో నవ్విస్తూ ఏడిపించిన జానీవాకర్‌నూ "జీనే కహా మేరా జిగర్ గయారే" (సిఐడి), "మై బొంబయికా బాబూ" (నయా దౌర్), 'ఐదిల్ ముష్కిల్ జీనా యాహా – జరా హట్‌కే, జరా బచ్‌కే– ఏ హై బొంబయి మేరి జాన్' అని పాడుతూ నవ్వుల పువ్వులు దోసిళ్ల నిండా అందించిన 'జానీవాకర్'ను ఏ సినీరసికుడు మర్చిపోగలడు?

మనసా... తెలుసా?

కౌన్సెలింగ్ సైకాలజిస్ట్,
పర్సనాలిటీ
డెవలప్‌మెంట్ ట్రైనర్,
ఫోన్ :
9849130141

హిప్నో కమలాకర్

నేను ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాను. నా సహోద్యోగి మూడుగంటలకంటే ఎక్కువసేపు పనిచేయడు. లంచ్‌కు, షాపింగ్‌కు, ఫోన్‌లకు సమయం వృథా చేస్తుంటాడు. తోటి ఉద్యోగులతో కబుర్లు చెబుతాడు. అతని పద్ధతి మాకెవరికీ నచ్చట్లేదు. ఉద్యోగినుల తోటి ఇంట్లోవాళ్లలా వ్యవహరిస్తాడు. అందరిపై పెత్తనాలు చెలాయిస్తుంటాడు. ఆర్డర్స్ జారీ చేస్తుంటాడు. అతని పనితీరుపై ఫిర్యాదు చేయవచ్చా?

– సుబాన్, హైదరాబాదు.

అతను వ్యవహరిస్తున్న పద్ధతిని, దానివల్ల మీరెంతగా ఇబ్బంది పడుతున్నారో అతనికి మంచి మాటల్లో వివరించండి. అతను ఉపయోగించే పదజాలంలో మీకు నచ్చని వాటిని రెండు ఉదాహరణలతో ఎత్తిచూపండి. "నీవు కూడా ఒక ఉద్యోగివి, సహోద్యోగివి" అని అతనికి తెలియజేయండి. ఆర్డర్స్ జారీ చేసినప్పుడు 'సారీ చేయలేను' అని చెప్పాలి. ఇలాచేసి చూడండి. అయినా అతని ప్రవర్తనలో మార్పు రాకపోతే పై అధికారులకు ఫిర్యాదు చేయండి.

మా వారు చనిపోయి మూడేళ్లయింది. బాధను తట్టుకోవడం నా తరం కావడంలేదు. బాబు(10), పాప(7) ఉన్నారు. వారితో సరిగా ఉండలేకపోతున్నాను. మనసు మార్చుకోవడంకోసం ఏదైనా ఉద్యోగంలో చేరదామనుకుంటున్నాను. పిల్లలకు మరికాస్త దూరమవుతానేమో అన్న భయం. ఈ స్థితిలో నేనేం చేస్తే బాగుంటుందో చెప్పండి.

– గిరిజ, నల్లగొండ.

ఇప్పటికే ఆలస్యం చేశారు. జాబ్‌లో చేరండి. ఆర్థిక ఇబ్బందులు లేనప్పుడు ఉద్యోగం చేయనవసరం లేదు. పదిమందికి సహకారంగా ఉండొచ్చు. మీకు మానసికంగా ఊరట కలగటానికి, వారికి ఆర్థికంగా సహాయం చేయడానికి ఇది ఉపయోగపడుతుంది. అలా ఇష్టం లేకపోతే పార్ట్‌టైమ్ జాబ్ ఉత్తమం. అటు పిల్లల్ని చూసుకోవచ్చు. ఇటు ఉద్యోగం చేయవచ్చు. నెమ్మదిగా మీ ఆలోచనల్లోనూ మార్పొస్తుంది.

సమస్యలకు ఆహ్వానం

మీకు లేదా మీవాళ్లకు మానసికమైన సమ్యలేమైనా తలెత్తాయా? ఏం చేయాలో పాలుపోక సతమతమవుతున్నారా? అయితే వెంటనే ఆ సమస్యేంటో మాకు తెలియజేయండి. సైకాలజిస్ట్ శ్రీ హిప్నోకమలాకర్ తగిన పరిష్కారాన్ని తెలియజేస్తారు.

మా చిరునామా: ప్రజాశక్తి ఆదివారం అనుబంధం, ఫ్లాట్ నెంబర్: 1, అశోక్ నగర్, హైదరాబాద్ - 500 020.

నేను నాలుగు నెలల గర్భిణిగా ఉన్నప్పుడు ఉద్యోగానికి రాజీనామా చేశాను. ఆర్థిక ఇబ్బందుల వల్ల మళ్లీ ఉద్యోగం చేయాల్సిన పరిస్థితి. బిడ్డ పుట్టడంవల్ల ఖర్చులు పెరుగుతాయి. అందుకనే మళ్లీ ఉద్యోగం చేయాలనుకుంటున్నాను. ముందు చేసిన ఉద్యోగానికి తిరిగెళ్తే బాగుంటుందా లేదా వేరే ఉద్యోగం చూసుకోవడం మంచిదా కాస్త చెప్పండి.

– గౌతమి, బిలాసపూర్.

మీరు తాత్కాలిక ఉద్యోగాలను చూసుకోవాలి. కంప్యూటర్ ఉంటే డి.టి.పి చేసుకోవచ్చు. లేదంటే ఫుల్‌టైమ్ ఇంటర్వ్యూకు హాజరై సందర్భం చూసి ప్రెగ్నెన్సీ గురించి చెప్పాలి. మీ పనితనాన్ని, నిజాయితిని, క్రమశిక్షణను చూసి మీకు మెటర్నిటీ లీవు ఇస్తారు. మీ స్థానంలో వేరొకర్ని తీసుకోడానికి ఇష్టపడరు. ప్రసవానంతరం ఉద్యోగం చేసుకోవచ్చు. అవసరాలు, ఆర్థిక ఇబ్బందులు, తప్పనిసరి పరిస్థితులలో ఇలా చెయొచ్చు.

ఆర్.ప్రవీణ్‌కుమార్

ఆటాడే రోబోలు



రోబోలు ఇప్పుడిప్పుడే మనుషుల్ని అర్థంచేసుకుంటున్నాయట. అవి మానవ చర్యల్ని సునిశితంగా పరిశీలిస్తున్నాయని ఎంఐటి పరిశోధనాకేంద్రం డైరెక్టర్ రాడ్‌బ్రూక్స్ అంటున్నారు. అందువల్లే 'మానవ-రోబో సమన్వయం' ఇప్పుడు పెద్ద సబ్జెక్టుగా మారింది.

50ఏళ్ల క్రితం డార్ట్‌మౌత్ యూనివర్సిటీలో జరిగిన కాన్ఫరెన్సులో తొలిసారిగా 'కృత్రిమ మేధోశక్తి' చర్చకు వచ్చింది. అది కాస్తా పజిల్స్, చెస్ ఆడే స్థాయికి రోబోను తీసుకొచ్చింది. తర్వాత 'నేనెక్కడున్నాను? నా చుట్టూ ఏముంది? నేనెలా స్పందించాలి?' అన్న మూడు ప్రశ్నలతో ఆలోచించేస్థితికి ప్రస్తుతం రోబోలు చేరాయి. 'రెండేళ్ల క్రితం రోబోలు కష్టంగా యజమానుల నుంచి పసిగట్టి, నేర్చుకున్న తెలివితేటల్ని ఇప్పుడు తయారైన కంప్యూటర్లు కూడా ప్రదర్శించగలుగుతున్నాయి. ఇది ఆశ్చర్యకరం' అన్నారు బ్రూక్స్. మరమనుషులకు ఇప్పుడు మనుషులను పోలిన ప్లాస్టిక్ చర్మాన్ని అతికేస్తున్నారు. 'చర్మం చాలా ముఖ్యం. అది లేకపోతే మనుషులకు తాము భిన్నమన్న భావన రోబోల్లో మొదలవుతుంది' అని బ్రూక్స్ అభిప్రాయం. ప్రస్తుతం భాషను గుర్తించే దిశగా రోబోలను మలిచే కృషిలో నాసాలోని రోబో టెక్నాలజీ విభాగం నిమగ్నమైంది. ఈ విభాగానికి నేతృత్వం వహిస్తోంది స్కల్జ్.

'మొదట 'శోధన', 'అర్థం చేసుకోవడం' ఈ రెండు అంశాలను సాధించాల్సి ఉంది. తర్వాత యజమానితో మాట్లాడేప్పుడు కళ్లలోకి చూసే ధోరణి (ఐ-కాంటాక్ట్)లో ఉండేలా చూడాల్సి ఉంది' అంటున్నారు కేంబ్రిడ్జి పరిశోధనాకేంద్రానికి చెందిన క్యాండీ సిడ్నర్. ప్రస్తుతం వీరు రూపొందించిన 'పెంగ్విన్ రోబో' కదలడంతో పాటు, నవరసాలనూ అర్థంచేసుకుంటుంది. రోబోలు మనుషులతో మరింత చనువుగా మసలగలిగితే వాటిని ప్రేమించినంతగా ఇంకెవరినీ ఇష్టపడలేరని సిడ్నర్ అంటోంది.

కానీ హ్యూమన్‌రోబోలను వ్యతిరేకించే శాస్త్రవేత్తలూ ఉన్నారు. ఇవి వస్తే మనుషుల ఏకాంతానికి భంగం కలుగుతుందన్నది వారి వాదన. 'మీ కళ్లలోకి చూసి, మీ మొహాన్ని తరిచిచూసి భావాలు అర్థంచేసుకునే రోబో మీ దగ్గర ఉందనుకోండి. ఓ వ్యక్తి మీ పక్కపక్కన తిరుగాడుతున్నట్లే కదా. ఇది ఇబ్బందికరం' అని ఎంఐటికి చెందిన మరో డైరెక్టర్ షెర్రీ టర్కిల్ వాదిస్తున్నారు. 'అప్పుడిక డ్వారిన్ సిద్ధాంతానికి చెదలు పట్టడం ఖాయం' అని ఆయన అంటున్నారు. 'నిజంగా అనుకున్నంతా అయితే కష్టమే. మీరు జబ్బు పడితే ఓ రోబో పక్కన ఉండాలని కోరుకుంటారు. కానీ ఆ సమయంలో మీ దగ్గర ఉండాల్సింది మనుషులే. యంత్రం కాదు' అంటున్న షెర్రీ టర్కిల్ వాదనకూ క్రమంగా మద్దతు పెరుగుతోంది.

'రోబోల కన్నా మనుషులు ఎప్పుడూ ఓ అడుగు పైనే ఉంటారు. భావ వ్యక్తీకరణలోకానీ, నిర్ణయాత్మకంగా ఆలోచించడంలో కానీ వారికి సాటే లేదు. ఊయలలో ఉన్న ఓ పసిపాప ఎందుకో తెలీదుకానీ నవ్వుతుంటుంది. నిజంగా నవ్వగలిగే రోబో తయారైనా, అలా అన్యాపదేశంగా నవ్వడం మాత్రం ఎప్పటికీ సాధ్యంకాదు' అని ఎంఐటి భారతీయ డైరెక్టర్ దేవ్ రాయ్ అంటున్నారు. నిజమే కదూ!

వాషింగ్టన్‌లోని అలాస్ స్కల్జ్ అనే శాస్త్రవేత్త ఇంటికి వెళ్లినవారికి జార్జ్‌తో దాగుడుమూతలు, దొంగాపోలీస్ ఆటలు ఆడుతూ కనిపిస్తాడు. జార్జ్ ఆయనగారి మనవడో, లేక పెంపుడుకుక్కో కాదు. అక్షరాలా స్కల్జ్ మహాశయుడి పెంపుడు రోబో. తాను ఎక్కడ దాక్కుంటే స్కల్జ్ తనను పట్టుకోలేడో అది ఆలోచిస్తుంది. ఇక జార్జ్ దాక్కోవడానికి ఎన్ని దార్లున్నాయో పరిశీలించి, పక్కాగా పట్టుకుంటుంది. రోబోతో మానవసంబంధాలకు ఇది అత్యున్నత దశ. మరమనుషులకు మానవస్పర్శను, మానవత్వాన్ని జోడించే సిసలైన రోబోవిప్లవం ఇప్పుడే మొదలైంది మరి.

'మానవ వాతావరణంలో ఇమిడిపోగలిగిన రోబోలు కావాలి. అవి పూర్తిగా మనుషుల్లాగానే మనతో కలిసిపోవాలి. ప్రస్తుతం మనల్ని రోబో చైర్‌లా భావిస్తుంది. అది మనుషుల్లా భావించే రోజు రావాలి' అని మెస్సాచుసెట్స్ టెక్నాలజీ ఇనిస్టిట్యూట్‌లో ఉన్న రోబోటిక్ లైఫ్‌గ్రూప్ డైరెక్టర్ సింథియా బ్రీజీల్ అంటున్నారు.

రోబోలు మనుషులుగా మారే అంశాల్లో మొదటిది ఆలోచనాశక్తి. మానవులకు మాత్రమే పరిమితమైన ఆలోచనాశక్తిని రోబోలకు అందించడం వల్ల వాటికి హ్యూమన్ టచ్ ఇచ్చే ప్రయత్నంలో ప్రస్తుతం శాస్త్రవేత్తలు తలమునకలై ఉన్నారు.

సాధారణ యంత్రంలా అయితే జార్జ్ తనలోని ప్రోగ్రామ్‌కు అనుగుణంగా వ్యవహరిస్తాడు. కానీ కొత్తదారులు వెతకడు. కానీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించి తనలోని ప్రోగ్రామ్‌ను ఎప్పటికప్పుడు మార్చుకునేలా జార్జ్‌ను తీర్చిదిద్దాడు స్కల్జ్. అయితే దాక్కున్న స్కల్జ్‌ను జార్జ్ అతనికన్నా ఆలస్యంగా పట్టుకోవడం గమనార్హం.

'ఇంకా మనం పైపైనే ఉన్నాం. పూర్తిస్థాయి ఆలోచనశక్తిని రోబోకు అందించే చర్యల్ని మరింత వేగవంతం చేయాలి. మరో పదేళ్లలో అది ఈ స్థాయిని దాటి మానవులతో సమానంగా ఆరోగ్యస్థితిని పొందగలుగుతుంది. అప్పటికల్లా అనేక చేతులు కలిగిన రోబోలు మన ఇళ్లలో అనేక పనులు చేస్తూ కనిపిస్తాయి' అని స్టాన్‌ఫోర్డ్ కృత్రిమ మేధోశక్తి ప్రయోగశాల డైరెక్టర్ సెబాస్టియన్ త్రున్ చెప్పారు. గత సంవత్సరం ఓ ఎడారిలో కారును నడిపే రోబోను రూపొందించినందుకు ఆయనకు అంతర్జాతీయ పురస్కారం కూడా లభించింది.

'ఐ-రోబో రూంబా' అనేది ప్రస్తుతం ఇళ్లను శుభ్రపరిచే పనిలో ఉంది. గదిలోంచి అందరూ వెళ్లిపోగానే అది తన చేతులకు పనిచెబుతుంది. అదీ మానవ రోబోల ప్రత్యేకత. దశాబ్దాలుగా వైర్లు, కేబుల్‌తో ఆలోచించిన

కొత్త పుస్తకాలు

యశోధర

ఈ పుస్తకానికి 'యశోధర, వైఫాఫ్ గౌతమ బుద్ధా' అని పేరెందుకు పెట్టారో బోధపడదు. ఇదేం ఆంగ్ల పుస్తకం కాదుగనుక బుద్ధుడి భార్య యశోధర అంటే బాగుండేది. పోతే పుస్తకం కొన్నాక దాదాపు ఎవరూ కూడా తిన్నగా కథలోకి వెళ్ళరు. ముందుమాటలు, తర్వాతి మాటలు, అట్ట చివరున్న వివరాలు... ఇవన్నీ తిరగేశాకే అసలు కథలోకి ప్రవేశిస్తారు. ఒకరకంగా ఇవి ఇంటి ప్రాంగణంలా వుంటాయి. అలా తిరగేస్తూ ఎటూ పుస్తకానికి రెండో వైపునున్న నాలుగుముక్కలూ చదివేస్తారు. అవి చదివాక ఇక ఆలశ్యం చేయాలనిపించదు. అవి నిజాలని నమ్మినా, అతిశయోక్తులని కళ్ళు తిప్పినా మొత్తానికి ఏ సంగతీ తేల్చుకోవాలనుకోవడం సహజం. అలా కథలోకి వెళ్తే కొంత ఆసక్తి కలిగేమాట నిజం. దాంతోబాటు కొంత నిరుత్సాహం కలిగేమాట కూడా అంతే నిజం.

బుద్ధుడి గురించి ఎంతోకొంత అందరికీ తెలుసుగానీ యశోధర గురించి ఎవరికీ పెద్దగా తెలీదు. కనుక ఆవిడ విషయాలు తెలుసుకోవడం ఆసక్తికరంగానే వుంటుంది. కానీ కథనం మట్టుకు పేలవంగా వుందని చెప్పక తప్పదు. చెప్పిందే చెప్తూ విసిగించడం కూడా ఇందులో వుంది. రచయిత ఏం రాసినా తనకంటూ ఒక గురి వుంటుంది. కొన్ని కొన్ని గ్రంథాలు కొందరు పాఠకులకు పరిమితమౌతాయి. ఈ యశోధర అటు పెద్దవాళ్ళ స్థాయిలోనూ లేదు, ఇటు చిన్నపిల్లలను ఉద్దేశించి రాసినట్లూ తోచదు. ఆ లోపాన్ని గుర్తించి సవరించుకుంటే బాగుండేది. దీన్ని వేలెత్తి చూపడంగా భావించక రచయిత ముందుముందు ఈ జాగ్రత్త తీసుకుంటారని ఆశిద్దాం.

- రతన్

(యశోధర, వైఫాఫ్ గౌతమ బుద్ధా, రచయిత: డా॥ గూటం స్వామి, పేజీలు: 138, వెల: 60/-, ప్రతులకు: నవోదయ బుక్ హౌజ్, విశాలాంధ్ర బుక్ హౌజ్, దిశ పుస్తక కేంద్రం, జి. స్వర్ణలత, డోర్ నం. 5-458, గురునగర్, సెంటాన్స్ స్కూల్ రోడ్, రాజమండ్రి - 533 101, తూ.గో. జిల్లా)



కులగీత

వచన కావ్యం

నాగమ్మ పూలే

వెల: 50/-, పేజీలు: 138

ప్రతులకు: విశాలసాహిత్య అకాడమీ

2-2-186/53/5, రామకృష్ణ నగర్,

బాగ్ అబంర్‌పేట్,

హైదరాబాద్ - 500 013

జిసనారా

కవన దహనం

మినీ కవితలు

వెల: 30/-

పేజీలు: 62

ప్రతులకు:

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

అన్ని బ్రాంచీలలో..



మోక్షగుండం విశ్వేశ్వరయ్య సంక్షిప్త జీవిత పరిచయం

ఆయనది నిండు నూరేళ్ల జీవితం. అదీ సంపూర్ణారోగ్యంతో తన శతజయంతి వేడుకలు చూసుకుని, ఏడునెలల అనంతరం కీర్తిశేషులయ్యారు భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య. ఆయన సంక్షిప్త జీవితపరిచయం చదివినవారికి 'ఆయనెంత గొప్ప వ్యక్తి' అన్పిస్తుంది. ఆయనపై అభిమానం పెరుగుతుంది. ఆయన జీవితవిశేషాలు పూర్తిగా తెల్సుకోవాలనే ఆసక్తి కలుగుతుంది.

ఈ పుస్తకప్రారంభంలో ఓ కొటేషన్ వుంది. 'మహనీయుల జీవితచరిత్రల అధ్యయనంగా స్వయంకృషితో మహోన్నత శిఖరాలను అందుకున్నవారి చరిత్రల అధ్యయనం స్ఫూర్తిదాయకమే కాక ఉత్తేజకరం' అని. జీవితంలో విజయవంతమవ్వాలని కోరుకునేవారికి, ఇప్పుడు తెలుగులో, ఆంగ్లంలో వస్తున్న లెక్కలేనన్ని పుస్తకాలకు మించిన ప్రేరణను మోక్షగుండం విశ్వేశ్వరయ్య సంక్షిప్త జీవిత పరిచయం అందిస్తుంది.

తెలుగుపాఠకులకు విశ్వేశ్వరయ్యగా పరిచయమయ్యారుగానీ, ఆయన అసలు పేరు విశ్వేశ్వరాయ. పుస్తకంలోనూ అదే విధంగా రాశారు.

విశ్వేశ్వరాయ బాల్యం నుండి క్రమశిక్షణకు మారుపేరుగా వుండేవాడు. విద్యార్థిగా తరగతిలో రాణించేవాడు. బీదరికంవల్ల కొందరు కుంగిపోతారు. నిరాశలో కూరుకుపోతారు. విశ్వేశ్వరాయ ఏమాత్రమూ చలించక ముందుకు సాగాడు. బాల్యం, యౌవనం, కుటుంబజీవితం అన్ని దశల్లోనూ ధైర్యంగా ఎన్నో అవరోధాలను ఎదుర్కొన్న కర్మయోగి విశ్వేశ్వరాయ.

స్పెషల్ చీఫ్ ఇంజనీర్‌గా 1909లో హైదరాబాద్‌లో నియమితులయ్యారు. శరవేగంతో పనులు చేసేవారు. ఇతర ఉన్నతాధికారులు వారికి ధీటుగా కదలలేకపోయేవారు. 1919 నుండి 1959 వరకూ భారతదేశంలో ఎన్నో పథకాలను, సలహాలను అందించారు. దేశప్రగతికి తోడ్పడే ప్రతి కార్యక్రమంలోనూ ఆయన హస్తం వుండేది. విశ్వేశ్వరాయ జీవితగాథ దేశప్రగతి గాథ. 'నేను ఇనుములా తుప్పు పట్టను. నిరంతరం జ్యోతిలా వెలగాలనుకుంటున్నాను' అనేవారాయన. రోజుకు 18గంటలు పని చేసేవారు. ఏనాటి కార్యక్రమాన్ని ఆనాడు ముందుగానే రాసుకుని యథాతథంగా అనుసరించేవారు. కఠినమైన క్రమశిక్షణ, సమయపాలన, నిబ్బరంగా పనిచేయటం ఆయన జీవిత విధానం. ఆయన సేవలు విస్తృతమైనవే కాక శాశ్వతమైనవి.

- శ్రీకృష్ణ వరప్రసాద్

మోక్షగుండం విశ్వేశ్వరయ్య సంక్షిప్త జీవిత పరిచయం

రచయిత: డాక్టర్ జానమద్ది హనుమచ్ఛాస్త్రి, పుటలు: 60, వెల: 25/-, ప్రతులకు: విశాలాంధ్ర బుక్‌హౌస్ అన్ని శాఖలూ.

డబుల్ కా మీఠా

కావలసిన పదార్థాలు

బ్రెడ్ ప్యాకెట్	-	ఒకటి చిన్నది
వనస్పతి	-	రెండు కప్పులు
పంచదార	-	రెండుకప్పులు
యాలకులపొడి	-	పావుస్పూన్
జీడిపప్పు	-	అరకప్పు
కిస్‌మిస్	-	అరకప్పు

తయారు చేసే పద్ధతి

మొదట మూకుట్లో వనస్పతి కాగనిచ్చి ఒక్కొక్క బ్రెడ్ స్లైస్ వేసి ఎర్రగా వేయించి తీయాలి. తర్వాత ఓ గిన్నెలో పంచదారను తీగపాకం పట్టుకుని వేయించిన బ్రెడ్ స్లైస్‌లను వేయాలి. పాలను మరగ కాచి ఇందులో పోసి బాగా కలపాలి. యాలకుల పొడి చల్లి ఓ గంటపాటు బ్రెడ్‌లను ఇలా నాననిచ్చి నేతిలో వేయించిన జీడిపప్పు, కిస్‌మిస్‌లను దీనిలో కలపాలి. డబుల్ కా మీఠా సిద్ధం.

- జ్యోతి, ఖమ్మం

రుచి

కావలసిన పదార్థాలు

శనగపిండి	-	రెండు కప్పులు
నెయ్యి	-	నాలుగు కప్పులు
పంచదార	-	రెండు కప్పులు
బేకింగ్ సోడా	-	అరస్పూన్

తయారు చేసే పద్ధతి

మొదట పంచదారను ఓ గిన్నెలోకి తీసుకుని దీనిలో కొంచెం నీరు పోసి పాకం పట్టుకోవాలి. పాకం తయారవుతుండగా, కొద్దిగా నెయ్యి పాకంలో వేసి శనగపిండిని కొంచెం కొంచెం పోస్తూ ఉండలు కట్టకుండా బాగా కలియబెట్టాలి. తర్వాత తక్కువ సెగలో ఉడికించాలి. కొంచెం కొంచెం నెయ్యి వేస్తూ కలుపుతుండాలి. బాగా దగ్గరపడి కాస్త ఎర్రగా అవుతుండగా బేకింగ్ సోడా కలిపి ఒక ప్లేట్‌లో నెయ్యిరాసి ఈ మిశ్రమాన్ని అందులో పోసి సమంగా సర్ది, చాకుతో కావలసిన సైజులో గాట్లు పెట్టుకుని చల్లారాక ముక్కలు చేసుకోవాలి.

మినప్పిండి చెక్కలు

కావలసిన పదార్థాలు

మినపప్పు	-	రెండు కప్పులు
బియ్యప్పిండి	-	నాలుగుకప్పులు
కారం	-	ఒక స్పూన్
జీలకర్ర	-	ఒకస్పూన్
ఉప్పు	-	తగినంత
నూనె	-	వేయించడానికి సరిపడ

తయారు చేసే పద్ధతి

మినపప్పును ఓ పూట నీటిలో నానబెట్టుకుని నీరు తీసేసి మిక్సీలో వేసి మెత్తగా రుబ్బుకోవాలి. దీనిలో బియ్యప్పిండి, కారం, ఉప్పు, జీలకర్ర వేసి గట్టిగా కలుపుకోవాలి.

ఆ తరువాత, చిన్న చిన్న ఉండలుగా తీసుకుని పాలితిన్ కవర్‌పై చెక్కలుగా నొక్కుకోవాలి. వీటిని నూనెలో ఎర్రగా వేయించి తీసుకోవాలి. కరకరలాడుతూ రుచిగా ఉంటాయి.

మైసూర్ పాక్

పుట్టకొక్కులు

పుప్పాల కృష్ణమూర్తి

రాత్రి కురిసిన వర్షానికి మైదానమంతా తడిగా ఉంది. ఆదివారం కావడంతో [illegible] అఖిల అన్నయ్య అమర్, ఆండాళ్లు [illegible]

[illegible] గ్రౌండులోకి వచ్చింది. అక్కడి నుండి [illegible] అక్కడ బోలెడన్ని పుట్టకొక్కులు [illegible] రెండు, మూడు అంగుళాల ఎత్తున పుట్టకొక్కుల్ని [illegible]

[illegible] చూద్దాం రా..." అంది అఖిల. బిళ్లనక్కడే వదిలేసి ఇద్దరూ పరుగెత్తుకుంటూ వచ్చారు. వాళ్లను పట్టించుకోకుండా అప్పమ్మ పుట్టకొక్కులు పోగు చేస్తోంది.

"ఎందుకవి తెంపుతున్నావు?" అడిగింది అఖిల. అప్పమ్మ చెప్పలేదు.



"ఎందుకో చెప్తే... ఇంకో చోట చాలా ఉన్నాయి. చూపిస్తాం" వెంటనే అంది ఆండాళ్లు.

"నిజంగానా? ఎక్కడున్నాయి?" ఆశగా అడిగింది అప్పమ్మ.

"ఏం చేసుకుంటావో చెప్తేనే..." ఊరిస్తున్నట్లుగా అంది ఆండాళ్లు.

"ఏముంది? కూరొండుకుంటాం..." తేలిగ్గా అంది అప్పమ్మ.

"యాక్...థూ.... ఇవి కూరొండుకుంటారా?" అంది అఖిల. వాళ్లేదో వింత చూస్తున్నారని అమర్, అరవింద్ కూడా అక్కడికొచ్చారు.

అఖిల మాటలు విని, "వీళ్లు పుట్టకొక్కులే కాదు. పుట్టలోని పాముల్ని కూడా తింటార్రా..." అన్నాడు అరవింద్. నలుగురూ ఎగతాళిగా నవ్వారు. తనను అలా గేలి చేసేసరికి అప్పమ్మకు దుఃఖం పొంగుకొచ్చింది.

"మా అమ్మతో చెప్పకపోతే చూడు. ఊ... ఊ..." అని ఏడుస్తూనే పుట్టకొక్కులు మొత్తం కోసుకొని ఒడి నింపుకుంది.

"తను వాళ్లమ్మతో చెప్తే మా అమ్మ మన వీపు వాయగొడ్తుంది. వెళ్దాం పద" అంటూ నలుగురూ ఆటకు పరుగెత్తారు.

అప్పమ్మ ఏడుస్తూ వెళ్లడం చూసిన అన్నపూర్ణ, "ఏం జరిగింది?" అని అడిగింది.

"వాళ్లు నన్ను ఏడిపించారు. నేను పుట్టకొక్కులు కోసుకుంటుంటే... మేం పాముల్ని తింటామంట. వాళ్లంటున్నారు" అంది ఏడుస్తూనే.

"అలా అన్నారా? వాళ్లకు బుద్ధి చెప్తానుగానీ... నీ పుట్టకొక్కులన్నీ నాకివ్వు. ఈ యాభై రూపాయలు తీస్కెళ్లి మీ అమ్మకివ్వు. చక్కగా చికెన్ కొని, వండమని చెప్పు" అంది నోటు ఇస్తూ. అప్పమ్మ డబ్బులు తీసుకొని, పుట్టకొక్కులు ఇచ్చింది. ఏడుపు ఆపి ఇంటికి పరుగెత్తింది.

మధ్యాహ్నందాకా ఆడి, అలసిపొయ్యాక, "అమ్మా... ఆకలేస్తోంది. అన్నం పెట్టు" అంటూ పరుగెత్తుకొచ్చారు అఖిల, అమర్.

"అరవింద్, ఆండాళ్లు మీరు కూడా రండి. అందరం కలిసే భోజనం చేద్దాం" వాళ్ల ఇంటికెళ్తున్న పిల్లల్ని పిలిచింది అన్నపూర్ణ.

"రావే అక్కా! ఆంటీ చేసే వంటలు భలేగా ఉంటాయి. మా అమ్మ కూడా మీ వంటల్ని మెచ్చుకుంటుంది ఆంటీ...." అన్నాడు అరవింద్ లోపలికొస్తూ.

"నిజంగానా? అయితే మీ కోసమే ఇవాళ ఓ వెరైటీ కూర చేశాను. తిని, ఎలా వుందో చెప్పాలి" అంది అన్నపూర్ణ.

"అలాగే ఆంటీ" అంటూ బాత్రూమ్‌లోకి వెళ్లి కాళ్లూచేతులు, ముఖం కడుక్కొని డైనింగ్ టేబుల్ ముందు కూర్చున్నారు.

అందరికీ అన్నాలు పెట్టి, తనూ వడ్డించుకుంది అన్నపూర్ణ. 'వెరైటీ కూర' అంటూ తను వండిన కూరను అందరికీ వడ్డించింది.

"ఇదేంటి? మాంసం ముక్కల్లా ఉన్నాయి" అన్నారు పిల్లలు అనుమానంగా చూస్తూ.

"శాఖాహారమే. మాంసంలాగే ఉంటుంది. పోషక విలువలు కూడా ఎక్కువే. ఇదిగో నేను తింటున్నాను" అని ఒక ముక్కను నోట్లో వేసుకుని లొట్టలేసింది. వెంటనే పిల్లలు కూడా కూర కలుపుకున్నారు.

"బావుంది వెరైటీ కూర" అని మెచ్చుకుంటూ మొత్తం గిన్నెను ఊడ్చేశారు.

"మమ్మీ! ఇంతకీ నువ్వు ఏం కూర వండావు?" అడిగారు పిల్లలు.

"పుట్టకొక్కుల కూర" అంది కూల్‌గా.

"పుట్టకొక్కులా?" అన్నారంతా ముఖం అదోలా పెట్టి.

"అవును. ఉదయం ఆ అమ్మాయి తెంపుతుంటే, 'యాక్... థూ...' అని అసహ్యించుకున్నారు కదా. ఆ పుట్టకొక్కులే" తాపీగా అంది అన్నపూర్ణ.

కొద్దిసేపు మౌనం తర్వాత, "ఇంత టేస్టీగా వుంటాయా మమ్మీ?" నెమ్మదిగా అడిగింది అఖిల.

"వండిన వాళ్లను బట్టి రుచి ఉంటుంది. ఇంత మంచి కూర, అప్పమ్మ వాళ్లు వండుకుందామని కోస్తుంటే ఎందుకు ఏడిపించారు?" అడిగింది అన్నపూర్ణ.

"మనం ఎప్పుడూ తినలేదు కదా మమ్మీ"

"అదే తప్పు. ఒక్కొక్కళ్ల ఆహారపుటలవాట్లు ఒక్కో మాదిరిగా ఉంటాయి. అవి మనుషుల్ని బట్టి, ప్రాంతాన్ని బట్టి మారుతుంటాయి. చాలామంది చేపల్ని, పీతల్ని ఇష్టంగా తింటారు. మనం గోవుల్ని పూజిస్తాం. వాటి మాంసం తినే వాళ్లు మన మధ్యే ఉన్నారు. అలాగే కుక్క మాంసం, పాముల సూపు చైనావాళ్లు ఇష్టంగా తీసుకుంటారు. థాయ్‌లాండ్‌లో కీటకాల్ని ఫ్రై చేసుకుని మరీ తింటారు. అంతమాత్రాన వాళ్లను అసహ్యించుకోకూడదు. ఎగతాళి చేయకూడదు. ఇష్టంగా తింటే ఏదైనా అలవాటౌతుంది. తెలిసిందా?" పిల్లలకు హితబోధ చేసింది అన్నపూర్ణ.

"సారీ! ఇంకెప్పుడూ అలా ఏడిపించం" అన్నారంతా ఏకకంఠంతో.

"వెరీ గుడ్. మంచి పిల్లలు. అందర్నీ మనం గౌరవిస్తేనే మనల్ని ప్రేమిస్తారు" అంది అన్నపూర్ణ.

"వస్తాం ఆంటీ. వెరైటీ కూర చాలా బావుంది. మళ్లీ వచ్చే ఆదివారం కూడా వస్తాం. పుట్టకొక్కుల కూరే వండి పెట్టాలి" అన్నాడు అరవింద్. అందరూ ఒక్కసారే నవ్వుకున్నారు.